The First Tegul B-uweekly in Andhra Desa. The only Telugu Newspaper
for H. E. H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్.)


నం॥ చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn.) THURSDAY 22-3-1934

ఒక వారము తరువాత
ప్రాత పత్రిక కోరినచో వెల
వెలకు పరిమితి లేదు.

సంపుటము ౮ } శా.శ.౧౮౫౫ శ్రీభావనామసం॥ చైత్ర శు॥ ౭ గురువారము ౧౮-౬-౧౩౪౩ఫ { సంచిక ౨౬



రయ్యతువారిబందోబస్తు బందోబస్తువిధానములు

ఎమ్. నరసింగరావు రయ్యతుపత్రికా సంపాదకులు

—౦—

[ప్రస్తుతము ప్రతిరాష్ట్రమునందు, ప్రతిదేశము నందు రైతు జీవిత సమస్య గొప్ప ప్రాముఖ్యతె వహించియున్నది. ఈ వ్యాసమునందు నిజాంరాష్ట్రమునం దెప్పుడు బందోబస్తు ప్రారంభింపబడినదియు, ఎట్టి విధానములచే నవలంబింపబడు టచే రైతునకు కష్టనష్టముల వాటిల్లుచున్నవియు వివరముగా చెప్పింపబడినవి ఇవి నిజాంరాష్ట్రాంధ్ర ప్రదేశవాసులకు చిరపరిచితులున, దేశాభిమానులును, రయ్యతు పత్రికా సంపాదకులును నగు శ్రీ ఎమ్. నరసింగరావు గారిచే వ్రాయబడి రయ్యతుపత్రికయందు ముద్రింపబడెను. ఈ విషయమునకే శ్రీవారిచే వ్రాయబడిన వ్యాసముల వరుసగా ముందు ప్రకటింపబడును. భాషాంతరీకరణము పదపదమునకు గాక భావమును గైకొని యే చేయబడినది.

అనువాదకుడు]

బందోబస్తు ప్రారంభము

హైదరాబాదు సంస్థానమునందు క్రీ శ ౧౮౭౫ లో రయ్యతువారి బందోబస్తు విధానము బొంబాయిరాష్ట్రమునందములోగల పద్ధతులననుసరించి ప్రారంభింపబడెను శ్రీ శే సయ్యదు శే మాదీఅలీసా॥ ప్రథమబందోబస్తు నాజము గానియమింపబడిరి వీరికేవలము మొహాసనుల్ మల్కు అనుభవము కూడ యొసగబడెను కిర్కి శేషులు ఔరంగాబాదు జిల్లాలో వివటకా తాలూకా పైమాయిషును, పరతుబందీని గావించిరి భూమియొక్క స్థానము (హైసియ్యతు) ను గురించియు పద్ధతి బొంబాయి రాష్ట్రమునందుగల విధానముల ప్రకారమే యిచటకూడ నవలంబించ బడెను వల్లరేగడ భూమియొక్క స్థానము దాని లోతునుబట్టియు చెలుక అనగా ఎఱ్ఱభూమియొక్క స్థానము దాని వెడల్పు, ఇసుకమట్టియు నిర్ణయించవలయునని యే విధానము అమలులోనికి దేబడెను మహరాష్ట్రమునందు రేగడి భూములు మహారాష్ట్ర ప్రాంతమునందును, ఎఱ్ఱభూములు తెలంగాణ ప్రాంతమునందును తరచుగాగలవు తెలంగాణమునందు రేగడిభూమియు, మహారాష్ట్రమునందు ఎఱ్ఱభూమియుగూడ సామాన్యముగా కానవచ్చును

భూస్థాన పరిశోధన బాధ్యత

పైన వివరింపబడిన విధానము ననుసరించి భూమియొక్క స్థానమును పరిశోధించునట్టి కష్టతరకార్యము స్వల్పవేతనముల బొందుకైనుల వశమొనర్పబడెను దీనిని యీ సంస్థాన ప్రథమ నాజంబందోబస్తులగు మహాబు మొహాసనుల్ మల్కుగారుగూడ యొప్పుకొనుచున్నారు

భూమియొక్క స్థానమును పరిశోధించుటయే బందోబస్తుయొక్క ముఖ్యతమకార్యమై యున్నది ఇది మూలభసాధ్యముగు కార్యమని తలచుటకవీలులేదు కాని అట్టిముఖ్యతమమైనట్టియు క్లిష్టమైనట్టియు కార్యము ౨౦,౨౫ రూప్యములవేతనము పొందుకైనులపై విడిచిపెట్టుట ఆశ్చర్యమైన విషయము, పీఠశాస్త్ర (సైంటిఫిక్) విషయములను గురించిన వారనియు, లేక గొప్పబాధ్యతతో గూడికొనినట్టికార్యము వీరి వశమొనర్పుటకు వీరికానము విద్యాకౌశలత యింతగొప్పదని చెప్పుట కష్టతరమైయున్నది

పంటధర నిర్ణయించుట

ఆయాతరగతికి చెందినభూమికిగు సేద్యవ్యయమును దృష్టియందుంచుకొని పంటలయొక్క ధర నిర్ణయింపబడును ఈతరగతికి చెందినభూములను సేద్యము చేయుటవలన కృషికునికి లాభంతోనె మిగులునట్టి మునుచేయు ఈనాయభిప్రాయము నెరవేరకలయున పాఠకులకు గ్రాహ్యమగును

వివిధతరగతులకు చెందిన సమాన నైశాల్యము గల భూభాగములు ... సేద్యముచేయు వ్యయము లు, దానికగు బుణపు వడ్డియు సమానమేననియు, నమకొనుడు కాని భూమి వివిధ తరగతులకుచెందిన దగుటచేత పంటయొక్క పరిమాణము దిగువ విధముగా నుండును —

భూమియొక్క స్థానము	పంట పరిమాణము (మణుగులలో)	సేద్య వ్యయము	వడ్డి	పంట ధర	పంటయొక్క శేర్పేరు ధర ప్రతి పేటుకు
మొదటి తరగతి	౨౦౦ రు	౧౦౦ రు	౨౫ రు	౧౨౫ లు	౦-౯-౧౧
రెండవ తరగతి	౧౫౦	౧౦౦	౨౫	౧౨౫	౦-౧౩-౪
మూడవ తరగతి	౧౦౦	౧౦౦	౨౫	౧౨౫	౧-౧౩-౧౦
మొత్తం	౪౫౦	౩౦౦	౭౫	౩౭౫	

మొదటి తరగతికిచెందిన భూమియొక్క పంట ప్రతిసేరు ధరకు ౦-౯-౧౧ లవియు రెండవ తరగతి భూమియొక్క పంట ప్రతిసేరు ధర రు ౦-౧౩-౪ లవియు, మూడవ తరగతికిచెందిన భూమియొక్క పంట ప్రతిసేరు ధర రు. ౧-౩-౧౦ అనియు నిర్ణయమగునటుల పై పట్టికవలన తేలును, కాని యీ మూడు తరగతులకు చెందిన భూమివలన పండు మొత్తము పంట యొక్క ప్రతిసేరు ధర యెట్లు నిర్ణయమగునో తెలిసికొనవలసి యున్నది

వ్యవసాయ యోగ్యమగుపంటయొక్క ధరల నిర్ణయము సత్యహీనమగు భూమికగు సేద్యవ్యయముల ననుసరించి చేయబడును ఏలన దీనికగు సేద్యవ్యయములు లభించనిచో భూమి సేద్యమొనర్పబడక పడావాపడును కావున ఈభూములు సేద్యమగుచుండుటవలన వీని సేద్యమునకై వెచ్చింపబడుచున్న వ్యయములు లభించుచున్నవని తెలిసికొనవగును

పైన వివరింపబడిన విధానము ననుసరించి మొత్తముపంటయొక్క ప్రతిసేరు ధర రు ౧-౩-౧౦ అని నిర్ణయమగును అప్పుడు మొదటితరగతి భూస్వామికి రు ౨౫౦ లును, రెండవతరగతి భూస్వామికి రు ౧౮౭ లును, మూడవతరగతి భూస్వామికి రు ౧౨౫ లును వసూలగును విభాగము దిగువవిధముగా నగును —

భూమియొక్క తరగతి	పంట ధర	సేద్య వ్యయము, వడ్డి	మిగులుబడి
మొదటి తరగతి	౨౫౦	౧౨౫	౧౨౫
రెండవ తరగతి	౧౮౭	౧౨౫	౬౨
మూడవ తరగతి	౧౨౫	౧౨౫	

భూమి వివిధతరగతులకు చెందిన దగుటచేత మూడవ తరగతి భూస్వామిగాక మిగిలినమొదటి, రెండవతరగతి భూస్వాములు వరుసగా రు ౧౨౫, ౬౨ లు లాభముపొందుచున్నారు మూడవతరగతి భూస్వామికెట్టి లాభమునుండదు

భూస్థాన పరిశోధనా విధానము

పైన వివరింపబడిన విషయములనుబట్టి భూమియొక్క స్థానమును పరిశోధించుపని ప్రాముఖ్యమైనట్టిదై యున్నను బందోబస్తు నియమావళి (ఖవాయిదు) యందు దీని నిర్ణయమునకెట్టి ప్రత్యేకవిధానము తెలుపబడలేదు వరంగలు బందోబస్తు మొహతమీమింసా॥ ఖమ్మం తాలూకా ౧౩౪౧ ఫ దివిజను రిపోర్టునం దిట్లు లేఖించిరి —

ఖుష్కీ తరిభూములలో వానిస్థానమునుబట్టి ఉత్తమ, మధ్యమ, అధమ తరగతుల నిర్ణయించుటకు నేటివరకును బందోబస్తు మొహతమీముల యభిప్రాయములపై నాధారపడియున్నది ”

ఎచట బందోబస్తు మొహతమీముల యభిప్రాయము పైననే సర్వ మాధారపడియుండునో ఎచట భూస్థాన పరిశోధనా విధానములు తెలుపబడలేదో నచట సరిగా భూమియొక్క స్థానము నిర్ణయింపబడునవియు భూమియొక్క ధర నిర్ణయమగుననియు నెట్లు విశ్వాసముంచ వీలగును? సత్యహీనమగు భూమిపైగూడ నొక్కొక్కప్పుడు ఉత్తమ మధ్యమ తరగతుల భూమిపన్ను విధింపబడును ఇది ఈరాష్ట్రముయొక్క నేలకొలది కృషికుల అనుభవసిద్ధమైన విషయము భూమియొక్క స్థానము నిర్ణయించుటకు కెట్టి విధానములు లేకుండుటచే అధమతరగతిభూమి యుత్తమ మధ్యమ తరగతులలోను చేర్చబడునట్టి భయము సర్వసామాన్యము ఇందువలన చిక్కులుగూడ గలుగుచుండును

పొరపాటుల కవకాశములు

భూమియొక్క స్థానమును పరిశోధించుటయందు బందోబస్తు యధికారులవలన తప్పులగుట కవకాశములేదని చెప్పుటకెట్టి యాధారములేదు, ఈరాష్ట్రమునందలి కొన్ని తాలూకాల బందోబస్తు నివేదికలవలన నే యొట్లు బందోబస్తు యధికారులవలన భూమితరగతిని పరిశోధించి నిర్ణయించుటలో తప్పులగుచున్నవో, యెట్లు ఉత్తమ, మాధ్యమతరగతికి చెందినభూములపై సామాన్యమగు పన్నును, అధమతరగతికి చెందినభూములపై అధికమగుపన్నును విధించుట కవకాశములు గలవో విదితమగును ఏతత్కారణమునకై హైదరాబాదుప్రాంత బందోబస్తు మొహతమీమింసా॥ తమ ఉస్మానాబాదు జిల్లాలోని ఊసా తాలూకా ౧౩౨౪ ఫ దివిజను రిపోర్టునందు తుల్జాపూరు తాలూకా పరతుబందీ విషయమై యిట్లు తెలిపిరి —

నలుగు తాలూకాలో నుండి యీ తాలూకాలోని (౫౪) గ్రామములను (ఇవి గుట్టలచే నాక్రమింప బడిన ప్రదేశములు) తుల్జాపూరు తాలూకాలోని ౭ గ్రామములును, మొత్తము (౫౬) గ్రామములలో సుమారు రు ౧౭౯౪ లు అనగా ప్రతి ౧౩ ౧౫ పరతుపై మాత్రము అధికము గావింపబడెను దీనికి బదులు గాఉత్తమస్థానమునకు చెందిన తుల్జాపూరు తాలూకాలోని ౯౪ గ్రామములలో ఎట్టి యాధిక్యతయు గాకపోవుటయే గాక రు ౭౪ లు తగ్గెను ఉత్తమస్థానమునందె చెందబడు మిగత ౫౧ గ్రామములలో సుమారు రు ౧౧౭౧౯ లు తగ్గెను, సామాన్య భూములధర హెచ్చినట్లును, ఉత్తమ భూములధర తగ్గినట్లును దీని సారాంశము ఏవిధముగనైన నివిషయము రైతులకు సంతృప్తికరముగా లేదు ప్రభుత్వమువారి సిద్ధాంతపై విశ్వాసముంచ వీలులేదు ” ౧౪ పుట

అధికారుల అభిప్రాయములు

నాటి బందోబస్తు మొహతమీములగు జారాడ్జిగారు పూర్వపు యుద్యోగులగు మోల్వీ సయ్యదు హుసేన్‌సా॥, గోపాలరావు మదభూషిగారియొక్క పరతుబందీ విధానమును విమర్శించుచు నిట్లు వ్రాయుచున్నారు —

. పరతుల పునర్విమర్శన గావించుటయొక్క యుద్దేశ్యము ధారా హెచ్చించుటయై యుండెను ఇంతియగాక గోపాలరావుగారియొక్కయు, మోల్వీ సయ్యదుహుసేను సా॥ గారియొక్కయు యభిప్రాయము ప్రకారము ఇసుకను, మట్టినిబట్టి పరతుబందీయొనర్చు విధానమువలన నెట్టి సారాంశము లేదను? ఉదాహరణార్థము చూడబడు సర్వేనంబరు గా దానిలోతునుబట్టి పరతుబంది గావింపబడి ౧౪ ఆణాలు నిర్ణయింపబడెను దానికంటె యేయున్న సర్వేనంబరు ౨ యీవిధానము ననుసరించియే గావింపబడి ౧౪ ఆణాలు నిర్ణయింపబడెను కాని రెండవనెంబరు యొక్క పరతుబందీ ఇసుకను, మట్టిని బట్టి గావించినచో ౧౪ అణాలు నిర్ణయింపబడి దీనిపన్ను యందు అధికమగును ౧ వ నెంబరుయొక్క పూర్వపుపన్ను రూ ౨౦ లును ౨ వ నెంబరుయొక్క పూర్వముపన్ను రు౧౫ లును యున్నచో యీరీతిగను పరతుబందీవలన పూర్వముగల వ్యత్యాసం కేట్లపై యీ రెండు నెంబరుల నిచ్చుపన్ను రు ౨౦ లు అగును ఇందువలన మొదటినెంబరు పై పన్నునందెట్టి ఆధిక్యత లేకపోవుటయేగాక రెండవ నంబరుపై ఇసుకను బట్టి మట్టినిబట్టి పరతుబందిచేయుకొరకైన ప్రతిశతి ౩౦౦ హెచ్చగును ఇట్టి అధిక్యతే పూర్వపు ననుసరించి యెంతవరకు న్యాయమో అనుసరణీయమో, రైతు దీనినే దృష్టితో జూచునో, ఈవిధానావలంబనమువలన బందోబస్తు శాఖయొక్క అపఖ్యాతి పాలుగాదో విచారింపదగును ”(౧౭-౧౮-పుట)

భూమియొక్క స్థానముపరిశోధించువిషయమున బందోబస్తు యధికారుల యభిప్రాయములే (కలెక్టరుల యభిప్రాయములుగా భావింపదగినట్టి) యిట్లు భిన్నములై యున్న ప్రస్తుత బందోబస్తు విధానము ననుసరించి భూమియొక్క స్థానమును పరిశోధించునట్టి విధానములు పరిపూర్ణములని తెలుపుటకే మాత్రము వీలులేదు

ఆదాయ నిర్ణయము

ఎచట ఉన్నతమధ్యమ తరగతి భూములపై బదులుగా అధమతరగతి భూములపై సేద్యమొనర్చు కృషికునికి, సేద్యవ్యయములు బుణబాధలవడ్డి తీసివేయగా మిగులుబడి యేమియు నుండదో యచట బందోబస్తు యధికారులతప్పు పరతుబందీవలనను, అసత్యపూరితాభిప్రాయము వలనను అధికమగు పన్నును విధించు నవకాశములు గలవో నచట భూమిధర హెచ్చుగుటవలన ఆదాయము నందాధిక్యతగలిగెననియు, ప్రత్యేకముగా భూమిపన్నువలన ప్రతిశతి ౫౦ లేక ప్రతివత్సరభూమిధరవలన ప్రతిశతి ౨౫ ను సామాన్యాదాయ శిస్తులోపమున గైకొనబడుచున్నదని తలంచుట విశ్వాసయోగ్యముగా లేదు

లాభా లాభములు

ఆదాయనిర్ణయ కార్యముగూడ బందోబస్తు శాఖవారికొక ముఖ్యవిషయమై యున్నది దీనిపైననే రైతుయొక్క విస్మృతో (శ్రేయోభివృద్ధు) లాధారపడియున్నవి ఆదాయ నిర్ణయమునుగూర్చి నిర్ణయింపబడిన విధానముల నమలునందుంచుచూ బందోబస్తు యధికారి విచక్షణాయోగ్యతల బట్టియుండును. ఆదాయ నిర్ణయమునుగూర్చి ప్రత్యేకవిధానము తెల్పబడలేదు పండినపంటలో ప్రభుత్వభాగ మెంతయో, కృషికుని భాగ మెంతయో గూడ నిర్ణయింపబడలేదు ఆదాయ నిర్ణయమునుగూర్చిన పూర్వ విధానములు ప్రభుత్వమునకును, భూస్వాములకును, మొదలగువారికి నట్టివియు పొరపాటులను గలిగించునట్టివియు నైయుండవచ్చును కాని యీవిధానములవలననే సంవత్సరమునకైన ప్రభుత్వమునకు నష్టమై, న్యాయరీత్యా ప్ర

ఖుత్వమునకు రెండవకలవీసభాగము రెండవకున్నచో, వారి రెండ వసంవత్సరమున గైకొనబడుచుండెడిది. ఇదేవిధమున కృషీకుని కొక సంవత్సరమునకైన పోరపాటువనేమి, కాపనుకలవనే మి నష్టమువాటిల్లినచో రెండవసంవత్సరమున దానిని పొంద గలుగు వాశయుండుకొనుటకు వీలుండెడిది. కాని ప్రస్తుత విధానముల ననుసరించి రాబోవు లివిజను పరిమితిలోగా నిర్ణ యమవున్నందువలన మాన్యగలుగ వీలుకాగాదుబవలన కృషికుని గలుగునష్టమును పూరించుకొనుటకెట్టి యాశయు నుండజా లదు అర్థముసిర్ణయముయొక్క ప్రస్తుతవిధానము తదధికారి వియాధర్మములపై నాధారపడియుండుటవలన కృషికునికిది నష్టదాయకమైయున్నది కృషికునిక తనపై విధింపబడిన పన్నునుగూర్చి వివరములను పంపుకొనుటకు వీలులేకుండుటయే గాక, బందోబస్తు యధికారిచే విధింపబడిన పన్నునుగూర్చి యాతని కయిష్టతగలుగుచో దానిపై న్యాయస్థానమునందు పునర్విమర్శన గావింపగోరుటకుగూడ వాక్కులేదు ఒకవేళ బందోబస్తుయధికారి రైతులపై సానుభూతిగలవాడై, దీనిపో షకుడేయైయున్న నో తప్పక రైతులకు శ్రేయముగలుగునను టయందెట్టి సంశయమునులేదు కాని యిదియునువ్యక్తిత్వము పై నాధారపడియున్నది ఇందును వ్యక్తిత్వముగా నగుచో రైతులెట్టి కష్టపరంపరలను చిక్కుకొనెదరో తెలుపవలసిన యావశ్యకతలేదు నిర్ణయాన్ననుగూర్చి అయిష్టత యుండెడి ప్రస్తుత బందోబస్తువిధానము ననుసరించి కృషికుని కొక్క ఠాకొక్కపెగబడినది అదితన వంశపారంపర్యముగా వచ్చు చున్నభూమిని విడిచిపెట్టుకొనుటయే యైయున్న.

నిజాంరాష్ట్రము కైఫీయతు

చిదంబరశాస్త్రి కవిలె

సంపాదకతు:—చిత్రగుప్తుడు

సుమారు ౧౫-౧౬ దినముల క్రిందట (అనగా మాం సమీపమాంస బహుదిత్యము గా గోలకొండలో వాదాగ్నియం దు పక్వమగుచుండగా నేను సాంతపవిమీద [మాంసచర్మ కైన వోట్లకుకానె రెండు] కరీంనగరుకు మోటారుమీద పో వుచుంటిని మార్గమధ్యమందు నొక సుందరమూర్తులైన శా స్త్రులు బస్సులోనెక్కి నా ప్రక్కనే కూర్చునిరి. నేను చిన్న ప్పటినుండియు క్రొత్త వారిని చూచిన ముడుకొని మౌనము గా (Reserued) కూర్చునే స్వభావము కలవాడను. క్రొత్త వారు పలుమాటలు చెప్పితే యొక్కమాట జవాబిచ్చే మితి భాషిణిని ఈ శాస్త్రులు ఒక ఖద్దరుసంచిని చేతబట్టుకొని నా ప్రక్కనే ఎటులో సందు చేసికొని కూర్చుని అటుని, కద కొంత స్వయముడై సెలవుదు నల్లబొమ్మటోపిని చేతబట్టు కొని, ఉస్'' అని యొక అలసటను పొందోలు ధ్వనిచేసి తన ఖద్దరుపెల్లాతో మాముఖాలకుగూడ దెబ్బతగులునట్లుగా విసరుకుని కొంతసేపటికి నావంక చూచి ,,ఏమండీసార్ మీరెక్కడికి వెళ్తారూ, కరీంనగరుకా, నేనూ అక్కడికేగా, మీరేమి బళ్లో మేస్టరు గారా? ఆఫీసు గుమాస్తాలా యేంవ్యవ హారంమీద వస్తున్నారు.'' అన్నారు. వారిమాటలవల్ల క్రొ త్తవల్ల కొంత యిగ్గుకు తక్కువ శుద్ధి అయినవారు గాను, ఉత్త మ సర్కారువారియందు ఉత్సాహవంతులగు యువకులుగను క నిపించివారు. కొంచము లావుగ గనుపించివారు. ౩౦ ఏండ్ల ప్రాయమువండీ యుండగా ,,నాకు మేస్టరుపని క్లార్కుపని యీ దేశములో నెందుకండి'' అని వాటికి జవాబిచ్చితిని, అనగానే ,,అవునండీ! హిందువులను విచారించు నాథుడే లే డున్నది. నేను బి ఏ. ప్యాసు అయి యీదేశములో అనేక కోట్లా ఉద్యోగముకు గాను ప్రయత్నం చేస్తున్నాము గాని యే మున్న ఫలము లేకపోయింది'' ఇటుల మాట్లాడుచుండగనే మార్గమందొక గ్రామమువద్ద బస్సునిలువగా వాయువకుడు దిగి పోయెను, మారల కదల వని తలచితిని. కొం ౧౦ నిమిషముల కు బస్సు కదలెను. బస్సు కదలింది. వాపమాయువకుడు తనపై సుకొనెను తన సీటుపైన నాప్రక్కనే వదలిపోయినాడు [illegible] పైస్తకములోనైన యున్నదేనా కలుస్తానని అనుకొని [illegible] సంచిని తెరచిచూచితిని. అందు [illegible] రెండు ౨ ఖద్దరుషర్టులు ౧ ధోవతి ౧ [illegible] గాంధిన (తెనుగుది) ౧ ఆత్మ [illegible] అను సంగ్రహగ్రంథము ౧ పెన్సిలు [illegible] ౧ హోటల్లో డైరి ౧౯౩౮ దిగ [illegible] అవసరంవస్తులోని భాండారము. మనకేమియు [illegible] తెలిసి యూహించుంటిని. కాని కరీంనగరముపో [illegible] ఇనుమా యుత్తరములకట్ట వి [illegible] అమామీగా పాతనికొక అన్నయు తల్లియు [illegible] వ్రాసిన సమాచారములు కొన్నయాని, కృష్ణాజిల్లా ఆ [illegible] తెలియవచ్చినది. తాను తన అన్నకువ్రాసిన యు [illegible] పెట్టుకున్నాడు. అనకొన్నమా [illegible] చాల తమాషాగా గనిపించినవి. అన్నియు హై

దరాబాదును సంబోధించినవే. అందుచేత వరుసగా వానిని ప త్రికలో ప్రకటించుచున్నాను ఒకమాట చెప్పమరచితిని. అత ని పేరేమి ,,చిదంబరశాస్త్రి'' అని యుండుటచేతను అతనికి వచ్చిన జాబులన్నిటిపైనను పేరేయుండుటచేతను అతనుపే . చిదంబరశాస్త్రి యని నిశ్చయించికొంటిని. తాశాస్త్రిగారిచ్చి టసైనయుండని ఈ జాబుల నతని సెలవుతేసిది ప్రకటించినంధు మాచినట్లైన క్షమించి తనకోరెడు నన్ను విచారించిన కృతజ్ఞ తాపూర్వకముగా ఓసికొని పోవునదియు విశ్వసించుచున్నా ను ఆపర్యాయము మొదలు ప్రకటించుచున్నాను.

జాబు ౧

హైదరాబాదు ౨-౬-౩౮

బ్రహ్మశ్రీ అన్నగారి సముఖమున వడు లక్షనమస్కారములు. నేను తమతో సెలవుతీసికొని వచ్చటిబెవరము హైదరాబాదు నాంపల్లి స్టేషనులో దిగితిని. దిగినదిగగానే సుమారు పది మంది జట్కావాండ్లు నన్ను ముట్టడివేసిరి. ,,యాడికిపోతువు సామీ'' ,,నాకీ మంచిగాడీవా రాజ్'' ,,సామాను ఇట్లాయి య్యండి రాజాసాబ్'' అని నానావిధముల పీడించుచు నొకడు మూటను నొకడు పెట్టెను లాగికొనిరి. ఇద్దరు రాచేయి యీచే యి పట్టి లాగసాగిరి. ,,అన్న నా సామానుబూచేతులు వినగగో ట్లాడారేమి? నేను నాంపల్లికపోవాలె ఏంతిఖాను చెప్పండి'' అని యడిగితిని. ,,సవా మూ పాయి'' అనియొకడు ,,నా టక్కి యీ డావుందా చార్ మైల్ జానా'' అనవాడు ,,పకరూపాయి యియ్యండి మారాజ్ అంటు మూడవవాడు నన్ను ఝూడించి లాగెను ఏమున్నతోచక ,,ఇవో చూడండి వావలాయినా యి ష్టముండేవాండ్లు కట్టండి'' అనితలంచని ,,యాపూరు జేసెది.'' ,,ఏది యెప్పుడున్నా జట్కాయొక్క నాము ఘం'' ,,అరె మ్మదా నీబొమ్మ్కా వివితోని యేమిచలో'' అని నానావిధాల అట్ట సాగిరి. పరె యిట్లైతేనేమి తుదకు నా ఆణాలకో బండి ఎ క్కుటకు [illegible] యములుదేరాను. బండివాడిటులప్పి యిటులప్పి ,,యి [illegible] ౦ది నూపవయ్యా! యీడ్నెవుందంట చెప్పి యుం [illegible] ప్పినావు. సక్కా మూ పా యి యి [illegible] కు నిన్ను విడువను ,,అంటూ అప్పు [illegible] వెళ్లి తుదకొక చిటిసందులో నిలిపి ,,దిగుమారాజ్'' అ న్నాడు.

,,ఏమయ్యా సూర్యనారాయణశాస్త్రుల యిల్లిదేనా'' అంటే చూరయ్యా నానాచాములు ఈమలా జాకుతేల్యాము దగుదిగూ అరిగిఅరిగీ బేజారాయె'' అని సామాను క్రిందబెట్ట ,,పక్కరూపాయతే'' అని బెదరింపబట్టెను. ఇంక వీనితో కొట్లాడి లాభము లేదనియు యెటులో కార్యము సాధించుటకో వాలెఅనియు వానికొక రూపాయి యిస్తేనుంటేఅని సమాధా నపెట్టి నేను జాపించిన అడ్రెస్సును తీసుకొనివాచ్యలాగు చేస ఒకరూపాయ [illegible] పెట్టి పంపించి వేసితిని.

యింతవరకు క్షేమముగానున్నాను. గం॥ అమ్మగారి క్షేమములు వ్రాస్తూయుండగలరు. మరల ౨-౩ దివాలలో జా బువ్రాస్తాను. మీ తాసకి యీపట్నము క్రొత్తదగావుంది. అం తా తురకభాషామయమే.

జిల్లాల వార్తలు

పటేలు పట్వారీలపై నేరము

(విలేఖరి)

కొండపర్తి ; ౧౦-౬-౩౮:—

వరంగల్ తాలుకాలోచేరిన కొండపర్తి గ్రామమువం దు శేరుసూరు సుందేరావు, రాంరావు జాయింటుపట్టాలో సర్వేనెంబర్లు ౧౫౦౮—౧౫౦౯—౧౫౧౭—౧౫౨౬— ౧౯౭౫—౧౮౮౮—౧౫౦౫ మిందాలెక్కాస్తు యీనెంబర్లు సాలెవారు ఫసల్ అబీకాస్తు అయినవి. మొ॥ పట్వారి కొం డపర్తి అబీసుతాలబాలో సర్వేనెంబర్లు ౧౫౨౦—౧౫౨౫ తొం రావుజాయాలుపట్టేదాను కబ్జాలోవున్నది షరీకుచేయుక ఫసల్ యెక్కావలోపెట్టెనని సుందేరావుగారు ౨ ౧౮ యిసుఖం వ్వాను న్న ౧౩౪౭ ఫసల్ తారీఖున అలీజనాబు నూబేదారు సా॥ నూబే వరంగల్ గారికి పోస్టు రిజిస్టరీ నెం ౨౨౧ ద్వారా అర్జీపంపిరి. అటుపైన యేంజరుగుతి తెలియనందు న ౨౨౧ ఫసల్ వచ్చ ౧౩౪౭ ఫసలీ తారీఖున అలీజనాబు నుమ్మం తాలుకాదారుసా॥ డిస్ట్రిక్ట్ వరంగల్ గారికి అర్జీయి చ్చిరి. తక్షణం వరాకీనితోలించి నస్తురుముకముగా కొం డపర్తి పటేలుపట్వారీలను హాజరు చేయగలరనులను స్వాం తాలుకాదారు సా॥ గారి ఆజ్ఞ అయెను. ఆజ్ఞ ప్రకారము పటేలు పట్వారీలు దస్తురయుక్తముగా హాజరైయిరి పట్వారీనస్తరి ము రిజిష్టరీయుక్కలు మొకాబిలా చూడగా సుందేరావుగారి యిచ్చిన దరఖాస్తువిజమని స్థిరపడినదట. కాని తప్పిదస్థుల

ను యేమిశిక్షయులేదు. ఇదియిట్లుండ ౧౩౪౬ —౧౩౪౭ ఫ స్లీ నెంబర్లయొక్క మార్జుక్వారీకు [illegible] దేగావున చి ఆప్పుడే వసూలుచేయాలయుంటులను జరి [illegible] నప [illegible] సెంబర్లు తనకబ్జా [illegible] పుపాయిటు పటాదాదికబ్జాలో ఉన్నదని [illegible] ౦ ఆప్పుడు సర్వేం తాలుకాదారు సా॥ [illegible] పట్వారీ [illegible] సెంబర్లక [illegible] అసీనదని యు పేరాలో తీసుకవెళ్లి [illegible] నదనియు వపరాకీపెళ్లి యిజాలాను రించి [illegible] పరాకీ రావుసినాలోకి తీసుకవెళ్లెను. [illegible] (౫-౯-౦) రాఖులుచాయగా అక్కడ [illegible] ౩౮-౯-౦) రాఖులుచేయవలయునని చపరా [illegible]

సూర్యాపేటవార్తలు

ఏ ౨౨-౬-౧౯౩౮ ఆంధ్ర [illegible] గ్రంథాల యము కార్యనిర్వాహకసభ యేర్పడి [illegible] తీర్మానములు చేయనైనది.

౧. భారతి, గృహలక్ష్మి, గోలకొండ పత్రికలు తెప్పిం చుటకు

౨. సంయుక్త కార్యదర్శిగారికి మా సమునకు ఒకరూ పాయి సాదరఖర్చు పెట్టుటకు.

౩. లెక్కలు సరిచూడనైనవి. పెరీనరకు కోశాధిపతి దగ్గర ౩౪-౧౪-౩ నిలవయున్నవి, గ్రంథాలయ భవనమునకుగా యముకు సమీపమున వుప్పలి గోపయ్యగారి స్థలములో ౨౦ కుంటల స్థలము తీసుకొనుటకు కార్య [illegible] సభవారు ఆ లోచనలు చేయుచున్నారు ఇట్టితరి గో [illegible] అభిమా నం అప్పక జూపగలరని సభవారు [illegible] న్నారు.

౧౩-౬-౧౯౩౮ సాయంత్రం [illegible] లకు సదరుతెం కు నిచపాదీలో షవాదీదెంకు కొం [illegible] సభ జరుపబడె ను. ఈదిగువ తీర్మానములు [illegible] బడినవి.

౧. అప్పులు తీసికొన్నవారు మూడు సంవత్సరములలో పల మూడునెలలకు ఒకకిస్తుగా [illegible] సొమ్ము తీ ర్మానం చేయవలెను.

౨. కొంతమంది షరీకుల [illegible] ఖాసులు మంజూరిచెయ్య డిమైనది.

హత్యలు! హత్యలు

నల్లగొండ జిల్లాలో పెదగూడె గ్రామమునందు సొమ్ము లకొరకై ఒక స్త్రీ ఘోరముగా చంపబడినట్లు వార్త యొకటి వచ్చియున్నది. ఆ స్త్రీపేరు నరసమ్మ ఆమె ఒకనాడు యిం టికివచ్చుచుండగా త్రోవలో ఎవరో ఆమెపైబడి చంపిరట. ఆమెసొమ్ములను వలుచుకొని శవమును సమీపమునున్న ఒక బావిలో త్రోసిరట. ఇది వారము దినాల క్రిందట జరిగెను. జరిగిన మరువాడే శవమును కొందరు చూచిరి. ఇదేవిధముగా జగత్యాల గ్రామమునుండియు ఇటువంటిదేయగు ఒక హత్య జరిగినవార్త వచ్చుచున్నది.

బరారు భవిష్యత్తు తుదకు బ్రిటిషు నిర్ణయమేను

సికిందారాబాదు నిజాం ప్రభువుగారి కొనకు మాటలేదు

పార్లమెంటులో ఇండియా మంత్రిగారు చెప్పుట

—(౦)—

మార్చి ౧౫ వ తేదివారు ఇందను హౌస్ ఆఫ్ కామన్సు (పార్లమెంటు లోక్ (బ్రిటిషు శాసన సభ) లో ఒకరాయిన మి. ... నిజాం ప్రభువు గారికిచ్చు విషయమునుగూర్చియు, సికిందారాబాదు ను కూడ యిచ్చివేయుదురా యను విషయమును గూర్చియు అధాలీ డెవెస్ (శ్రీసభ్యులు) ఇండియా విషయములకుసంబంధించిన మంత్రియగు సర్ సామ్యుయల్ హోరుగారిని యడిగిరి ... ప్రశ్నలు వేసి బాధించెను. కొని హోరుగారు వాటన్నిటికి సులభముగా ఒకటిరెండు మాటలలో జవాబు చెప్పుటకు సాధ్యము కాదన్నాడని ఏదో చేసిగాని సమాధానము చెప్పి ముగించుకొనవలసి వచ్చెను. ప్రశ్నలును సమాధానములును పాఠకగా క్రింద సంగ్రహముగా పొందుపరుపబడుచున్నవి.

ప్రశ్న:—[illegible]

జవాబు:—[illegible]

[illegible]

ప్రశ్న:—అనుమాన్యవలన బీరారులో నిజాం ప్రభువుగారి గౌరవము అధికారము పోవునా?

జవాబు:—ఇట్టి ప్రశ్నలకు ఒకటిరెండు మాటలలో ... జవాబు చెప్పుట కష్టము. ... ఒక్కవిషయముగాని అనేక విషయములు విచారింపబడుచున్నవి. అన్ని అంశములును సెలెక్టు కమిటీవారిచే విచారింపబడుచున్నవి.

ప్రశ్న:—రెండుప్రభుత్వముల సంప్రతింపులు సెలెక్టుకమిటీ విచారణకు లోబడియున్నవా?

జవాబు:—అవి పార్లమెంటు తీర్మానమునకు లోబడియున్నవి వాస్తవము.

ప్రశ్న:—హైదరాబాదు నిజాం ప్రభువుగారికి ... సికింద్రాబాదు ... ఇచ్చివేయు విషయమును ఆలోచించుచున్నారా?

జవాబు:—... నిజాం ప్రభువుగారికి ... సంవత్సరమే ముద్రించేయబడెను. సికిందారాబాదు కంటోన్మెంటు ఏర్పాటులో ఏమార్పును చేయవలసిలేదు.

మైసూరు విషయము

[illegible]

జాబులు

సతీసక్కుబాయి

అయ్యలారా! ఆంధ్రదేశాభిమానులారా!

నేను కొంతకాలమునుండి మహాసత్వవతి భక్తశిఖామణి యగు సతీసక్కుబాయి నాటకప్రదర్శనమును శనులారయున్న ధుగాంతున్ కవి చకోరచంద్ర వ్యాయమునగ చేయియుంటిని అట్టిమహాభాగ్యము నాకున్నటి శనివారమురాత్రి సింహపురమందు లభించినాకోరిక సాఫల్యమైనందుకు అమితానంద ముగలైను ఇట్టి మహాపతివ్రత అటివారగు సక్కుబాయి పాత్రను తుంగ చలపతిరావుగారు ధరించి భక్తితదితర సరము ఋ వ్యక్తమైనగానము వీటియన్నిటిచే ప్రేక్షకులను రంజింప చేసి మహానందాబ్ధిలో కోలాహలించినందుకు యెంతయో కొనియాడదగిన వారిమాటను వందియుంటులేను మరియు ఆంధ్ర గంధర్వులావన్నకిట్టుల శేషగిరిరావుగారు శ్రీకృష్ణపాత్రనుధరించి ప్రేక్షకులు జయజయధ్వనులు గావించునట్లు గానముచేసిరి, వారిపాత్రమాధుర్యము వర్ణనాతీతము మహాతల్లియగు కథానాయకిఅత్తగారు మరియు యామెగారి కొమారుని పాత్రలుధరించినవారలు అస్ఖలితమైన చిత్రవిచిత్రచర్యలు జూపినందుకు ప్రేక్షకుల ఆనందించి సంతోషముమ బహిరంగపర్చినవారు ఎవరైనను వుడిరోబెదోయని నాకుసందేహము గలదు తది తర పాత్రలుకూడా తగుస్థలములబోచె ప్రకటించబడి సర్వజనులకు ఆనందము గల్గజేసిందునలకు ఆటగినూడవలోజాన షదినాటకము ప్రదర్శించుటకై కోరినందున నటుకులు అంగీకరించిరి ఇంతకుపూర్వము నేను అనేకనాటకములు చూచివుంటినిగాని దేనియందైనను నటకులందరు అసమాన ప్రజ్ఞావంతులుగను ప్రేక్షకులందరు ఆనందించినట్లును నాకుమాత్రము కనపడలేదు అట్టిమగనెటితో పెరవేరినది నాటకాంతరమందు యజరిసోటపన్నను సంతోషవచనములే వెలిబుచ్చిరికాని ఒకరైనను విన్నయాజన నాటకమునువారు కానబడలేదు

శ్రీభావనామసం॥ చైత్ర శు॥ 3 } ఇట్లు రా॥ సీతారామరావు దేశపాండ్యా నెలకొండపల్లి

కాలమాన నివేదిక

౧౩౪౩ ఫ. అర్దిబెహిష్తుతో అంతమగువారము

శీతోష్ణస్థితి.—

ఈవారమంతయు మంచులేక ఉదయమువేళల చల్లగా నుమబ్బులులేకను, పగల్లంతయు చక్కగా ఎండకాయుమను ఆకాశము శుభ్రముగాను ఉండెను

పైరు.—

తెలంగాణాలో రబీపంట సాగులోనున్నది మరట్వాడాలో కొన్నిచోట్ల ఇంకాను మిగియవచ్చునున్నది

తాటికి అక్కడక్కడ నీరుకట్టుటయు, కనుపుతీయుట యుజరుగు చున్నది శిరంవగములో కొన్నిచోట్ల అడకొద్దగా పురుగుల వ పాడగుచున్నది

వ్యవసాయ సామగ్రి.—

నియన్న, ఎద్దుల మేతయు కావలసినంత దొరకుచున్నవి అదిలాబాదు, నిజామాబాదు, మహబూబునగరు, నల్గొండ, వాంటేను ఉస్మానాబాదులలో పశువ్యాధి గలదు

ధాన్యముల ధరలు.—

(రాష్ట్రము నంతటను సరాసరి)

గోధుమలు	హాలీ రూ ౧ కి	—౯	శేర్లు
బియ్యము	"	"	—౭౪	శేర్లు
జొన్నలు	"	"	—౧౩	శేర్లు

నిజాంరాష్ట్రపు వరిపంట

ఆవ నివేదిక ౧౩౪౨—౪౩ ఫ.

[గడచిన ... తో అంతమగు ౫ సంవత్సరముల మధ్యను నాడ ఉన్నతి నిజాంరాష్ట్రమందు వరిపంటక్రిందభూమి ఇండియాలో అంతటను సాగుచేయబడ్డ వరి భూమిలో ౧౦౦ లో ఒక భాగముగ నున్నది]

అటితాని వరి వేయబడిన భూమియెంత! అందులో ఎంత ఫలితము వచ్చినది లేక రావచ్చును అనువిషయము మసూర్చి ఇది మూడవనివేదిక. దీనితర్వాత కడపటి నివేదిక వచ్చును.

౧౦౦౦౯౧౬౭౭ ఎకరాలు అంచనా వేయబడినది, పోయిన సంవత్సరమిదే కాలములో ౧౧౬౯౨౮౭ ఎకరాలు లేక ౧౧౦౦౦౦ కు ...౯౦౯ ఎకరాలు చొప్పున హెచ్చుదల రెండవ అంచనాలో పొడ్చినప్పో వారగాని ఎకరాలు లేక ౧౦౦౦౦కి ౧౧౯ లెక్కన హెచ్చుదల ఈ హెచ్చుకులకు కారణము ఇతాటి లెక్కలు ఎక్కువ వచ్చియుండుటయే

తాలీ సాగుబడి యింకను జరుగుచున్నది కాబట్టి ఈ సాలి అంచనాను ఇప్పుడు లెక్కగట్టరాదని కొన్ని ... వచ్చును

ఫలితము ౨౦౧౪౦౭౫౪ టన్నులని అంచనా వేయబడినది గతసంవత్సరములోని దీనికాలమునకు ౨౦౯౫౩౮ టన్నులు అంచనా వేయబడెను ఇప్పటి ధాన్యము ఎక్కువ దిగుబడి సరిగా నున్న కారణము ౧౪౭౭౯ టన్నులు లేక ౧౦౦౦౧౦ కి ౧౯౯ చొప్పున హెచ్చినట్లు యనది

కుప్పమ్మ కమలమ్మ కథ

తందనానా తాన తానందనానా, తందనానానాన తందానతాన

కుండలాలావారి కుప్పమ్మ ఒకనాడు, పనిబడివచ్చింది పక్కింటి వేపు
కడుపునొప్పితోటి కమలమ్మ పక్కపై, కళ్లనీళ్లు కంగారు పడుతూ
ఎందుకే ఓకమల ఎందుకే ఏడుస్తు, ఏమిబాధో చెప్పి ఏడమన్నాది.
కడుపునొప్పితోట కడగండ్లు బడుతూంటె, ఎగతాళి గిగతాళి ఇవ్వడానికు
అబ్బ యీబాధ నీకబ్బితే, యీమాయలన్నీని ఎగిరిపోయ్యే.
చూచియెల్లేవారు చెబుతారుగాని, బాధనంగతివారి బాబుయిన్నాడా
కమలమ్మయీలాగు కళ్లెర్రజేసి, దడదడాతిట్టంగ తడబాటులేక
కుప్పమ్మఅన్నాది కొంపేమిమునిగింది, లోధ్రబుడ్డీతాగలేక పోయ్యావా
మందులన్నిత్రాగి మతిచెదరిపోయింది, లోధ్రగీధావద్దు లోకమేవద్దు
అనిలోధ్ర విషయాన అపనిందలాడంగ, కోపగించుకొని కుప్పమ్మఅపుడు
తానుతొందరగాను తనయింటికెళ్లి, లోధ్రకొంచము తెచ్చి లోటాలో పోసి
కమలమ్మ వద్దంటె కనికరంలేక, తాను బలవంతాన తాగించినాది.
అదియేమిచిత్రమో ఆదేవుడెరుగు, దానిలోగుట్టేమొ ధన్వంతరెరుగు
పడకపై మెల్లంగపడి రాగ మెరుతూన్న, కమలమ్మ మొగమంత కళలుచేరింది
ఒక్కఎదుటునలేచి పక్కపైనుండి, కోగలించుకొని కుప్పమ్మనపుడు
ఏమిటేకుప్పమ్మ ఏటిమందేయిది, మన్నించవేతప్పు మరియిట్లగనవే
అనియిట్లువేడంగ అలదీనముగనూ, కుప్పమ్మబిరబిరా చెప్పసాగింది
ఆ సముద్రములోన అమృతంబుమల్లె, కేసరీకుటీరమున పూసింది లోధ్ర
ఆడవారిబాధలన్ని పోగొట్టుటకు, ధన్వంతరేవచ్చి ధరనిలపినాడు.
లోధ్రపాండుకీర్తి లోకమంతానిండి, ననులకంజరికిని జ్యోతినిచ్చింది
ముట్టుకుట్టులమాన్పి, పొట్టనొప్పులజెల్పి, నడుమునొప్పులగర్వ మడగించుతాది
ముట్టుసరిగారాక ముత్తుకుటూయున్న, ముదితలందరికిని మోదమిస్తాది.
అశ్వత్థవృక్షాల, గిశ్వత్థవృక్షాల చుట్టుముట్టూతిరిగి చీకాకుపొంది
బిడ్డగిడ్డాలేక బేలమై యేడ్చేటి, ముసలికయినాయిచ్చు ఎద్దుబిడ్డలన
గర్భకోశములోని గండాలుపోగొట్టి, సంతానమూనిచ్చు సౌభాగ్యమిచ్చు
ఎందుకంతాగొడవ ఎక్కువెందుకు కమల, దాన్నిమించిన మందు ధాత్రిలోలేదు
అదిస్త్రీల పాలిటి అకామధేనువే అదిస్త్రీలపాలిటి ఆకల్పతరువే
ఇదివినికమలమ్మ యింత వరకూదాన్ని, తాగనందుకు చాలవగచెంది తనలోన
ఇకముందునైనాను లోధ్ర తాగాలని, ఘట్టిగా ఓ పెద్ద ఒట్టేస్తుకుంది.

ఈ మందు అన్ని మందులషాపులలోను దొరకును.

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

స్థాపితము 1923

హైదరాబాదు బ్రాంచి ఎడ్వైజరీబోర్డు మెంబర్లు.—

(1) దివాన్‌బహద్దుర్ ఎస్ అరవముదయ్యంగారు (చైర్‌మన్)
(2) ధర్మవీర్ వామన్నాయక్‌గారు
(3) దేశముఖు పింగిలి కోదండరామరెడ్డిగారు
(4) దిన. డి. ఇటాలియాగారు
(5) సేఠ్. బలదేవదాస్‌గారు

డిపాజిట్లమీద వడ్డీరేట్ల వివరము.—

కలారు సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	నూటికి	రూ	3½
హాలీ సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	"	"	3
కలారు కరెంటు ఎకౌంట్లు	"	"	౨
హాలీకరెంటుఎకౌంట్లు	"	"	౨
ఫిక్సడ్ డిపాజిట్లు ౧సంవత్సరమునకుగాని అసంవత్సరములకుగాని	"	"	3
... నెలాఖరుకు ముగించే డిపాజిట్లపై		"	3౹

రాఘ్రుల సుబ్బారావు
(ఏజంటు)

సెలవు

ఈనాటి సోమవారమునాడు ఈలోగ శ్రీరామ నవమి సంభవించుటచే, మా పత్రిక వెలువడదు.

—వ్యవస్థాపకుడు

గోలకొండ పత్రిక

ప్రమాథివాను సం॥ చైత్ర శు॥ ౭

గురువారము

మహాత్ముల వివేకము.

ఈమధ్య సంభవించిన భూకంపముచే విశేషముగా పాడైన బీహారు ప్రాంతములయొక్క పునర్నిర్మాణమును గూర్చి ఆలోచించుటకై మార్చి ౧౬ వ తేదివాడు భారత దేశమునందలి వివిధ రాష్ట్రములు తరపున గొప్ప గొప్పవారు సమావేశమై అనేక తీర్మానములు చేసిరి. ఆ సమావేశమున గాంధి మహాత్ముడు స్వయముగా ప్రతిపాదించిన తీర్మానమే విశేషము. ఈ తీర్మానమువలన మహాత్ముడు సమితులలోనుండుటచే పరిపూర్ణమైన సేవ లభించును అని తలచిన దాని అతిసత్యమైనది.

భూకంపమువలన మొదటి భయముతీరిన వెంటనే నష్టపడినవారికి సహాయార్థము ప్రైవేటుగా లోకనిధిని, సుప్రసిద్ధ బీహారునాయకుడగు బాబు రాజేంద్ర ప్రసాదుగారు లోకనిధిని ఏర్పరచి దేశీయులందరినుండి విరాళముల నాకర్షింపసాగిరి. నష్టపడినవారికి సహాయముచేయుటకై చేయబడుచున్న ఈ ప్రయత్నములలో మొదటి నుండియు ఒక విధమైన భేదభావమునకు తావు గల్గెనని ఒప్పుకొనక తప్పదు. రాజేంద్రప్రసాదుగారు ప్రసిద్ధుడగు కాంగ్రెసు నాయకుడై యుండుటచేతను వారినాయకత్వమున నష్ట పరిహార కార్యము సంచు పాల్గొనుచుండిన వారిలో కాంగ్రెసుకుచేరిన వారుండుటచేతను కాంగ్రెసువారు ప్రభుత్వమువారికి గిట్టనివారు కాబట్టియు—ఒక రకమైన స్పర్థ కానవచ్చెను. ప్రభుత్వమువారినిధియే ఎక్కువగునో బాబు రాజేంద్రప్రసాదుగారి నిధియె యెక్కువగునో చూడవలెనని అనుకొన్నవారు గూడగలరు. ప్రైవేటుగారి నిధికి పంపబడు విరాళములకు మనియార్డరు ఫీజు చెల్లింపనవసరములేదని ప్రభుత్వమువారు ప్రకటించినపుడు—చూచినారా! ప్రభుత్వమువారి ఉపాయము బాబు రాజేంద్రగారి నిధి ప్రైవేటునిధికంటె ఎక్కువైనచో కాంగ్రెసు ప్రతిష్ఠ హెచ్చి ప్రభుత్వమువారి ప్రతిష్ఠ తగ్గును కాబట్టి భయపడి ప్రభుత్వవారీ ఉపాయముపన్నినారు అని ఆక్షేపించుచు, రాజేంద్రబాబుగారినిధికి పంపబడు విరాళములకు గూడ మనియార్డరు కమిషనులేకుండ చేయవలయునని యెందరో ఆందోళన చేసిరి.

ఈ విధముగా స్పర్థతో ఒకవంక ప్రభుత్వపక్షమువారును ఇంకొకవంక ప్రజాపక్షమువారును ఒకరితోనొకరు ఆలోచనలులేక ఎవరికివారు నష్టపరిహార కార్యమును చేయుచుండిరి. బీహారు యిప్పుడు సంభవించినట్టి గొప్పనష్టమును తీర్చి పునర్నిర్మాణము చేయుటకు ఎంతటిద్రవ్యమైనను చాలదు. అటువంటి సందర్భములో ప్రతి పైసయు మిక్కిలి అవసరమైనదానికి ఎక్కువలాభముచే కూరునట్లు వినియోగింపబడుట ముఖ్యము. ఇద్దరు నలుగురుచేరి ఒక్కొక్కరు ఒక్కొక్కనిధి కేర్పరచి ఒకరితోనొకరు కర్తవ్యమును గూర్చి ఆలోచింపకయే పనిచేయుటవలన ఒక్క అవసరమునకే ఇద్దరు అనవసరముగా కూడ వ్యయము చేయుట సంభవింపవచ్చును. దీనివలన పెక్కు ద్రవ్యమును వ్యర్థముగా వ్యయము చేయుటయగును.

మహాత్ముడు దీనిని చక్కగా ఆలోచించినారు. నష్టపడిన ప్రాంతములలో పనిచేయుచున్న ప్రభుత్వ ప్రతినిధులతో ప్రజా ప్రతినిధులతోను గూడ సంప్రతించినాడు. ప్రభుత్వ సంస్థలును ప్రజా సంస్థలును బీహారునష్టపరిహార విషయమున ఒకరితోనొకరు కలిసి ఆలోచించిపనిచేసిన కేగాని సాధ్యమైనంత తక్కువఖర్చుతో సాధ్యమైనంత ఎక్కువ లాభము సాధ్యము కాదని వారు గ్రహించినారు. కాబట్టియే సెంట్రల్ రిలీఫ్ కమిటీవారు ప్రభుత్వముతో సహకారము నడ్పవలెనని సూచించిరి. ఈ సూచనను సభవారామోదించియుండుట వివేకమే.

తీర్మానమును సభవారంగీకరింప వలసినదని కోరుచు మహాత్ముడిచ్చిన ఉపన్యాసమందు ఈ వాక్యములు వారిని ప్రజలు వ్యర్థముగా మహాత్ముడనలేదనుటకు నిదర్శనము:

„రాజకీయము కాక మానవమాత్రుడైనవాడు చేయదగినట్టి ఈ బాధానివారణ కార్యములోగూడ మనము కాంగ్రెసువారము కొంతకు ప్రభుత్వముతో సహకారము చేయవలెను అని తలచుకొని పనికి ప్రారంభించిన బాబు రాజేంద్రప్రసాదుగారును యితర కాంగ్రెసు వారలును దానినుండి విరమించుకొనుట మంచిది''

మరికొంత దూరముపన్యసించి మహాత్ముడిట్లు చెప్పెను:

„బాధానివారణ కార్యముద్వారా కాంగ్రెసు ప్రతిష్ఠను ఎక్కువచేయవలెనను ఆతురత్వముతో పనిచేయుట ప్రకటింపవలెను''

ప్రభుత్వమువారు నష్టపరిహార విషయమున ఇట్లుచేయుట మంచిదనియు విమర్శించుటసహకారమునకు విరుద్ధము కాదని మహాత్ముడు స్పష్టముచేసి యుండుటవలన సహకార ప్రభుత్వము వారు తలచిన రీతిగాచేయుట అను నిర్బంధము తప్పినదగును.

ఇపుడు ప్రభుత్వమువారు నష్టపరిహార కార్యమునకున్న ప్రజల ఈ మాత్రపు హక్కును నిరాకరింపక సహకారమున కంగీకరించుట మంచిది. ద్రవ్యమునిచ్చువారి కంతమాత్రము అభిప్రాయము ప్రకటించుహక్కైనను ఉండుట చేయదగిన కార్యము చక్కగా నెరవేరుటకు తోడ్పడగలదని తలచుచున్నాము.

గ్రంథస్వీకారము

కంచి వరదరాజశతకము

మరియు

కాశీవిశ్వనాథ శతకము

శ్రీయుత అల్లూరి రాజేశ్వర కవికృతములగు గ్రంథము లను సాదరముగా స్వీకరించితిమి. ఇందు కంచివరదరాజశతకమందు ప్రతిపద్యమును „భానుకోటితేజవరదరాజ'' అను చరణముతోను, కాశీవిశ్వనాథ శతకమునందు ప్రతిపద్యము „నిగతపాపయూథవిశ్వనాథ'' యను చరణముతో ముగియును. „విశ్వనాథ నిర్మలచరణసేవ'' యను చరణముతో ముగియు పద్యములు, „గదరా సుమతీ'' యను దానితో నంతమగు పద్యములవలెను—— వాటియందు భాషా శుద్ధి మాధుర్యములు లేకున్నను—— అక్షేపణీయములను కలిగియున్నవి. అద్భుతచ్ఛటల భక్తిప్రార్థనయు తన్మహిమాప్రకాశనయుగలవు.

స్థానిక వార్తలు

శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవము

సికిందరాబాదు—సికింద్రాబాదు

శ్రీ భావనామ సంగి చైత్ర శు ౧ శుక్రవారము నాటి నుండి శు ౧౫ వరకు తొమ్మిది దినములవరకు శ్రీసీతారామ కల్యాణ మహోత్సవము ఇచ్చటి సికింద్రా బజారు సరస్వతీ వీధిలో నున్న సరస్వతీ భజన సంఘము వారు జరుపుచున్నారు.

చైత్ర శు ౧ శుక్రవారమునాడు సాయంకాలము గంటల కారంభింపు జరిగెను. అటుతరువాత శ్రీసరస్వతీ బాలికా భజనసంఘములవారిచే యథావిధిగా భజన జరుపబడెను.

శు ౨ శనివారమునాడు సాయంకాలము ౪ గంటల నుండి ౬ వరకు ఆయుర్వేద పండిత శ్రీమాన్ పంచాంగము వేంకటాచార్యులవారిచే వాల్మీకి రామాయణ పారాయణము ను, రాత్రి ౭ నుండి ౯ గంటలవరకు పాండురంగ విఠలేశ్వర భజనయును, ౯ గంటల తరువాత భక్త సిరోమణి రామగిరి వరదరాజులు గారిచే శ్రీరామజననము హరికథా కాలక్షేపమును జరిగినది.

నేటినుండి యీ క్రిందివిధముగా కార్యక్రమము జరుపబడును:

చైత్ర శు ౩	ఆదివారము రాత్రి ౭ నుండి ౯ గంటలవరకు వి. వేంకటాచార్యులవారిచే హరికథా కాలక్షేపము ౯ గంటలనుండి భజనలు
చైత్ర శు ౪	సోమవారము రాత్రి ౭ నుండి ౯ గంటల వరకు ఆంధ్రనాటక సభవారిచే నాటకప్రదర్శనము తరువాత శ్రీయుత యోగానంద స్వామిగారిచే హరికథా కాలక్షేపము
చైత్ర శు ౫	మంగళవారము భజనలు
చైత్ర శు ౬	బుధవారము భజనలు శ్రీయుత కే వి కృష్ణారావుగారిచే హరికథ
చైత్ర శు ౭	గురువారము భజనలు
చైత్ర శు ౮	శుక్రవారము రాత్రి ౭ నుండి ౯ గంటల వరకు సంగీతసభ ౯-౩౦ గంటలనుండి శ్రీయుత కే వి కృష్ణారావుగారిచే హరికథా కాలక్షేపము
చైత్ర శు ౯	శనివారము రాత్రి ౭నుండి ౯ గంటల వరకు సరస్వతీ సంగీతమండలి వారిచే గానసభ భజనలు

భక్తులెల్లరు వచ్చి యుత్సవమును జయప్రదము చేయ ప్రార్థన. స్త్రీలకు ప్రత్యేకముగా స్థల మేర్పాటు చేయబడినది. పేదల కన్నదానము చేయబడును.

ఇట్లు
విధేయుడు
డ వీ బాలసుందరము
కార్యదర్శి

స్త్రీలతొగపులో జోక్యముచే పురుషుడు పోలీసు వశమగుట

ఈ నెల ౧౬ వ తేదివాడు యాకత్పురములో ఇద్దరు స్త్రీలు పోట్లాడుకొనుచుండిరి. ఇంతలో ఒక పురుషుడు ఆతగవులో జోక్యము కల్పించుకొని స్త్రీలలో ఒకరిని కొట్టెను. అప్పుడామె కంటినుండి నెత్తురుకారెను. అతడు పారిపోవచూడగా పోలీసువారు పట్టుకొని స్త్రీ అసుపత్రికి పంపబడెను. అతడు నిర్బంధములో నున్నాడు.

బీహారు భూకంపనిధి

హైదరాబాదు విరాళము

మార్చి ౧౫ వ తేదివాటికి ప్రైవేటు భూకంపనిధికి హైదరాబాదునుండి యొసగిన విరాళములు రూ ౫౦౦౦౦ లు అయినవి. అంతేగాక హైదరాబాదు రిలీఫ్ అసోసియేషన్ వారు వసూలుచేసినది రూ ౧౫౦౦౦ లు. అదే అసోసియేషను స్త్రీలవద్దనుండి వసూలు చేసినది.

రాష్ట్రమునుండి గెంటివేయబడుట

ఆమాసరీ అనువారు హైదరాబాదు వదలిపోవలెనని ఉత్తరువు చేయబడుటచే ఇపుడు సికింద్రాబాదులో నున్నాడని తెలియుచున్నది. అతడు ఒక కుటుంబము గవర్నరు కొడుకనని చెప్పుకొనుచుండెను. ప్రభుత్వమువారు తాను ఎక్కడి పుత్రుడగునో తెలియకపోయినను అతడు అనుమతి లేకనే వచ్చినందుకు చెప్పబడినది తెలిసిన విషయమే.

మ. ఘ. వ. ప్రభువుగారికి పంజాబీయుని విజ్ఞప్తి

సర్జాబులో మసీదుకట్టుటకు ద్రవ్యము కావలెను

అర్దిబెహెష్తు ౧౨ వ తేదీ సాయంకాలము మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు పబ్లిక్ గార్డన్సులో మసీదునుండి వచ్చు చుండగా మహమ్మద్ అమీను అను ఒక పంజాబీయుడు గార్డన్సు వద్ద ఒక విజ్ఞప్తి పత్రమును చేతబట్టుకున్న వారాని గమనము నకు సమర్పించెను. మ. ఘ. వ. ప్రభువుగారు దానిని గ్రహించి విజ్ఞప్తి పత్రమును చదువుచు కదాను, గంధకును తిరిగి యిచ్చి వేసిరి ఇచ్చివేయునపుడు విజ్ఞప్తి దారుని శ్రద్ధతో ఆలోచించెదము గదా. మహమ్మద్ అలునయా... నుండి వచ్చెననియు, అక్కడ మసీదును కట్టుటకు హైదరాబాదులో ద్రవ్యసహాయము కోరుటకై వచ్చెననియు తెలియుచున్నది.

జలగండము

మ. ఘ. వ. నిజాం పభుత్వమునందు విద్యుచ్ఛక్తి సం బంధమగు శాఖలో హబ్బిబుల్లా అహమ్మద్ ఒక మాసరిం హెంగిలోటు యుక్తనిబంధన ముస్తాకీమాకుతో హిమాయ తుసాగరు చెరువులో స్నానము చేయుచుండగా మునిగిపోయి చచ్చెనట.

—బులెటిన్

సర్ విశ్వేశ్వర్ నాథ్ దానుగారి విరాళాలు

సర్ విశ్వేశ్వర్‌నాథ దానుగారు విశేశ్వర్ని యున్న న పాఠశాలకు రూ ౧౦౦౦౦ లను, రెడ్డివిద్యాలయమునకు రూ ౧౦౦౦౦ లను, గోరక్షణ సంఘమునకు రూ ౫౦ లను వి రాళముగా నిచ్చిరి.

—బులెటిన్

పత్రికా ప్రతినిధిసభ

పత్రికా నిర్వాహక సంఘ స్థాపనమునుగూర్చి ఆలోచిం చుటకై ఏర్పరచ దలచబడిన సభ అర్దిబెహెష్తు ౧౫ వ తేదీనా డు జరుగవలసి యుండెను కాని యిపుడు కీ॥ శే॥ నలబత్ జా సోదరి మరణకారణముచే ఆపివేయబడినది.

చార్కమాను అగ్నిగండము

చార్కమానువద్ద గుడిసెయొకటి కాలిపోవుటవలన గా యపడి ఆసుపత్రికి గొనిపోబడిన ౧౨ మందిలో ౪ గురు మ రణించిరి. కొట్టి మొక్కలను ౫ గురు మరణించిరన్నది. ఆ గుడిసెలో మండుచుండి నిప్పువున్న బీడీని అంగళ్లలోనున్న మంటపాలపై వేయుటయే అగ్ని ప్రమాదమునకు కారణమని తెలియుచున్నది.

రూ ౫౦౦౦ ల నగల దొంగతనము

సికింద్రాబాదు వెంకటేశ బజారులో గత శనివారము ఒక హిందువుని తల్లి యింటిలో రూ ౫౦౦౦ ల నగలు దొం గిలింపబడినవి. ఆమె పేరు వెంకమ్మ గోవిందు. ఆమె నాడు హరికథ వినుటకై పోవుచు పడకగది గడియవేసి యింటికి బుర్ర తాళము వేసికాని పోయెను. ఆసమయములో ఒకదొం గ దిమ్మెలో లోపలికిదిగి పడకగదిలో ప్రవేశించి నగలపెట్టె నొ క దానిని తెరచి రు ౫౦౦౦ ల విలువగల నగలను దొంగిలించి పా రిపోయెను. వింత ఏమనగా అవెంకమ్మ తల్లిసొమ్ములకొన్ని అద్దెరాలో నుండెను. కాని వాటిని అదొంగ తాకలేదు వెంకమ్మ యింటికివచ్చి పడకగది తలుపు తీసియుండుటను చ గంపెట్టె తెరవబడియుండుటను జూచి గోలపెట్టెను. చుట్టుప్రక్క లవారందరు చేరి, పోలీసువారికి తెలియజేయబడెను, పరిశో ధన జరుగుచున్నది.

—బులెటిన్

ఎల్లగడ్డలబండి కోవిందా!

అర్దిబెహెష్తు ౯ వ తేదీనాడు ఎల్లగడ్డలబండి యొకటి సికింద్రాబాదుకు పోవుచుండగా బండివాడు ముందు రోడ్డుని పేరిలో నుండుటను గమనించి ప్రక్కన కాలిబాటపై పోని చ్చెను. అప్పుడు బండి యొక గుంటలో దిగబడుటచే క్రింద దొర్లెను. బండివానికిని బండిలోకూర్చుండిన మరి యిరువుర కును గొప్ప గాయములయ్యెను. వారు కె. ఇ. యం. ఆసుపత్రి లో చికిత్స పొందుచున్నారు

—బులెటిన్

రాకపోకలు

ఏప్రిలుమాసములో నవాబ్ జాఫరుల్లాఖాన్ గారు హై ద్రాబాదు వత్తురనియు, సర్కారువారి అతిథి భవనము లో విడిదిచేయుదురనియు తెలియుచున్నది.

నవాబ్ మహమ్మదు అంగు బహాదర్, వాజం కలెక్టరుగారు అసిఫాబాదు జిల్లాలో పర్యటనచేయుటకై పోయిరి.

బావిలో రెండు శవములు

అర్దిబెహెష్తు ౭ వ తేదీనాడు కందస్వామి బాగు 'పాం తములో భగవాన్‌దాస్ బిల్డింగ్సుకు సమీపమునవున్న ఒక బా విలో శవమొకటి కనబడెను పోలీసువారికి తెలియగ నేవారు వెంట వచ్చి ఆశవమును తీయునంతలో ఇంకొక శవము కన బడెను రెండిటిని బయటికి దీసిరి. ఒకశవము గురునాధరావు స హాయుడగు వామన్‌రావుదిగా గుర్తింపబడెను. రెండవశవము ఎవరిదో గుర్తించక లేదు. అతని తల్లిదండ్రులజాడయు లభిం పలేదు. విచారించగా వామన్‌రావు ఆత్మహత్య జేసి కొనెననియు రెండవయతడు బహుశా మొదటియతనిని రక్షిం చుటకై నీటిలోదూకి అకస్మాత్తుగా మరణించియుండుననియు తీర్పుచెప్పెను. మొదటిశవము తల్లిదండ్రులకు వశముచేయబడె ను రెండవది సర్కారువారి ఖర్చుతోనే కాల్చివేయబడెను వామన్‌రావు దీర్ఘకాలము నుండి బాధించుచున్న సుఖవ్యాధి కోర్వలేక మరణించినట్లు తెలియుచున్నది.

[illegible]

[illegible]

దొంగబాలుడు

[illegible]

ప్రభుత్వముతో సహకారము

గాంధిమహాత్ముని సలహా

[illegible]

[illegible]

[illegible]

రమ్యమైన ప్రదేశము మట్టిమయమైనది

[illegible]

[illegible]

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకు దొరుకు గ్రంథములు

[illegible]	1-8-0
[illegible]	0-[illegible]-0
[illegible]	0-12-0
[illegible]	[illegible]
[illegible]	0-6-0
[illegible]	0-2-0
[illegible]	0-1-0
[illegible]	0-2-0
[illegible]	0-1-0
[illegible]	0-1-0
[illegible]	0-0-6
[illegible]	0-1-6
[illegible]	0-1-0
[illegible]	0-3-0
[illegible]	0-2-0
[illegible] 100 కి	2-0-0
[illegible]	2-0-0

వలయువారు:—
గోలకొండపత్రికాలయము [illegible]
హైదరాబాదు (దక్కను)

నూతన భవన ప్రారంభోత్సవము.

[illegible]

—: కార్యక్రమము :—

1 [illegible]
2 [illegible]

తేది	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]

[illegible]

[illegible]
[illegible]

మహాత్ముని బీహారుసంచారము

బాబు రాజేంద్రప్రసాదుగారు ఎంతమాత్రము మహాత్ముని హరిజననిధి సంబంధమైన సంచారమునకు ఆటంకము కలుగ కేయరాదని అనుకొన్నను మానుకొనక లేకపోయినారు బీహారుకు భూకంపము ప్రకృతిశక్తి మైన ఉపద్రవమైనదో హరిజనులగుస్థితి మానవకృతమైనది అందువలన యుగయుగములనుండి హరిజనులను, గాంధిమహాత్ముడే తలచినట్లు భూకంపముకన్న అధికముగా బాధించుచున్న అస్పృశ్యతాదురాచారమును ఉపేక్షించుటయే అందువలననే బాబురాజేంద్రప్రసాదుగారు మహాత్ముని రక్షించుటకు ప్రయత్నించినారని బీహారు భూకంపము సంభవించినపుడు మహాత్ముడు దక్షిణహిందూస్థానము యొక్క దక్షిణాగ్రములో సంచారముచేయుచుండెను. ప్రస్తుతము బీహారు భూకంపబాధనుచెప్పి భూకంపనిధికికూడ మహాత్ముడు ద్రవ్యము వసూలుచేయుచుండెను కొన్ని పత్రికలును కొందరుప్రముఖులును మహాత్ముడు వెంటనే బీహారుకుపోయి బాధపడినవారి రక్షణకై యత్నించవలెనని కోరిరి కాని మహాత్ముడు తనవలన ప్రత్యేకముగా కావలసిన పని యున్నచో తాను వెంటనే అచటికిపోవ సంసిద్ధుడనని జవాబు చెప్పుచుండెను రాజేంద్రప్రసాదుగారి పిలుపునకై వేచియుండెను తుదకాపిలుపు వచ్చెను మహాత్ముడు దక్షిణ హైదరాబాదులో హరిజనసంచారము పూర్తిచేసికొని నేరుగా బీహారుకు పయనమైరి

మహాత్మునితోడ్పాటుని వచ్చుటకు రాజేంద్రబాబుగారు మొంగల్ సరిహద్దుకును, ప్రొఫెసర్ కృపాలినిగారు నాగపూరువరకును జమ్నాలాల్ బజాజ్‌గారు మొంగల్ సరిహద్దువరకును వెళ్లి మహాత్ముని కలిసికొని వారితోకూడ కాశీ-పాట్నా ఎక్స్‌ప్రెసులో పాట్నాకువచ్చిరి రైలుబండి పాట్నా స్టేషను లోనికిరాక పూర్వమే గాంధికి జయనుధ్వనులు చెలరేగినవి అప్పటికి ఎంతోముందునుండి అనేకవేలజనము మహాత్మునిదర్శనార్థమై స్టేషనువద్ద వేచియుండెను మహాత్ముడు మోటరుకారులోనికి చేరుటకుగూడ సందులేక కష్టముగానుండెను సెంట్రల్ రిలీఫ్ కమిటీయు వాలంటీర్లును పోలీసువారు మొదలగువారు కష్టముతో జనులను ఇరుప్రక్కల సదుపాటుచేసి మహాత్ముని కారులో చేర్చిరి కారులోనిలుచుండి మహాత్ముడు అందరికిని దర్శనమొసంగెను తర్వాత సెంట్రల్ రిలీఫ్ కమిటీయొక్క నిగ్రహమునకు మహాత్ముడు తోడ్కొనిపోబడెను మహాత్ముని మకాముచుట్టును గాంధీకిజేయను ధ్వనులు అరేగచునేయుండె

మహాత్ముడు పాట్నాకువచ్చు మార్గమున అలహాబాదులోదిగి శ్రీమతి కమలానెహ్రూ గారిని దర్శించిరి. శ్రీమతి కమలానెహ్రూగారు తీవ్రఅస్వస్థురాలై యిపుడు కలకత్తాకు చికిత్సకై పోవుచున్నారు. మహాత్ముడు మొంగల్ స్టేషనుండి పాట్నా కువచ్చుదారిలో రూ ౧౦,౦౦౦ లు బీహారు భూకంపనిధికి వసూలుచేసిరి. అలహాబాదు స్టేషనులో కాలివాండ్రతోసహా మహాత్ముని హరిజననిధికి ద్రవ్యము సర్పించిరి.

మార్చి ౧౧వ తేదీనాడు మహాత్ముడు మౌనవ్రతము ధరించుచున్న సబీహారుప్రజల కిట్టిందిసందేశమును వ్రాతమూలకముగా నొసంగిరి. "బాబురాజేంద్రప్రసాదుగారు చెప్పినప్రకారము నేను మెలగుటకు సిద్ధుడనైయున్నానని యిందుమూలముగా ప్రకటించుచున్నాను. మీకు ఉపద్రవము కలిగినపుడు నేను కన్యాకుమారిలోనుంటిని. కాని నామనస్సంతయును మీవైపే యుండెను. అవసరమని తోచినప్పుడు నన్ను రప్పించుకొనవచ్చునని బాబు రాజేంద్రగారికి తెలుపుచుంటిని. అస్పృశ్యత భూకంపముకంటె వేయిరెట్లధిక నష్టమును చేయుచున్నదని మీరు గ్రహింపవలెను. ఇట్లు తలచుటవలన మనము పవిత్రులమగుదుము. కలిగిననష్టమును ధైర్యముతో సహించి తర్వాత జరుగవలసిన కార్యమునకు మనము పూనుకొనవలసియున్నది."

రాజేంద్రబాబు సేఠ్ జమ్నాలాల్ బజాజ్ గార్లతోకలిసి గాంధిగారు మార్చి ౧౨వ తేది సాయంకాలము పాట్నానగరమందు నష్టపడిన ప్రాంతములను సందర్శించిరి దారిపొడుగునను వేనవేలు జనులు మహాత్ముని దర్శనమునకు సంతోషముతెల్పుచు అఖండస్వాగత మొసంగిరి.

మార్చి ౧౩వ తేదీనాడు మహాత్ముడు రాజేంద్రబాబు, మీరాబేన్, మిస్ మెరియల్ లిస్టర్ (మహాత్ముడు రెండవరౌండుటేబిలు కాన్ఫరెన్సుకు పోయినపుడు వీరింటనే విడిసియుండెను.) మిస్ హారిసన్ గార్లతోకలిసి ఉదయం ౬ గంటలకు బయలుదేరి మోటారుకారులో చాంపరాన్ వైపు ప్రయాణమైరి. చాంపరాన్ జిల్లాలో నష్టపడిన ప్రాంతములను సందర్శించి తర్వాత గాంధిగారు ఆరోజు సాయంకాలమే బీహారు సెంట్రల్ రిలీఫ్ కమిటీలకు తిరిగివచ్చిరి, చాంపరాన్ జిల్లా మేజిస్ట్రేటు ప్రసంగమునకుకూడ మహాత్ముడు హాజరైచేను. ప్రభుత్వము తాము చేయుచున్న కార్యము లనుగూర్చి మహాత్మునకు తెల్పిరి [illegible] సహాయనిధి, సెంట్రల్ రిలీఫ్ కమిటీవారు ప్రభుత్వము సహాయము మొదలగువానితో జనసంఘములు నష్టముల [illegible] కర్షకులయొక్క భూములు, రోడ్లు, చెరువులు మరమ్మతుచేయుట నష్టపడిన పంటభూములను మరమ్మతు చేయుటమొదల గునష్టపరిహార కార్యములెట్లు నిర్వహింపబడుచుండె

నో మహాత్మునికి తెలియచేయబడెను. శాశ్వత గృహములను కట్టించుకొనుటకై ప్రజలకు వచ్చువరకు ఉపయోగించగల వసతులను మహాత్ముడు చూచెను. అందులో ప్రభుత్వమువారు కట్టించినదాని ఖరీదు రు ౭౦౦ లు, కలకత్తా మేయరునిధినుండి కట్టింపబడినదాని ఖరీదు రూ. ౧౫౦.లు. ఈరెండురకముల వసతి గృహములను మహాత్ముడు మోతీహారిజిల్లా పాఠశాలవద్ద చూచెను. మధ్యతరగతులవారి ప్రముఖులతో మహాత్ముడు విచారించగా వారుయుండుకట్టుకొనుటకు అప్పులనుకోరిరి మోతీహారినుండి మహాత్ముడు బయలుదేరి ౧౪ వ తేది ఉదయము ౯ గంటలకు సఫరివారుగా ముజఫరుపూరు చేరిరి.

అక్కడ ప్రిన్సిపాల్ శేట్టి గారింట దిగిరి. ఇక్కడ బీహారు భూకంప నష్టపరిహారమునకు సంబంధించిన వివిధసంఘములను పని ప్రారంభించి యుండెను. మహాత్మునిదర్శనార్థమై అనేకులు జనులిచట చేరియుండిరి మహాత్ముడు ముజఫరుపూరులో నష్టపడిన వివిధప్రాంతములను మహాత్ముడు తనికీచేసి పరిహారముతో ఆరోజు సాయంకాలమునకు స్టీమరులో పాట్నాచేరె అప్పటికి జనులు అధికముగా వారిదర్శనార్థమై గుంపు చేరియుండిరి. గాంధిగారు బంకిపూరు మైదానమునకు నడచిపోయి అక్కడ సాయంప్రార్థనము ముగించిరి.

చాంపరాన్ జిల్లా సంచార విశేషములు

మహాత్ముడు చాంపరాన్ జిల్లాలో ఒకచోట ఇసుకమేటవేసి పాడుచేయబడిన వ్యవసాయకులను చూచి మీకుకలిగిన గొప్పదెబ్బకు మీరు నిరుత్సాహపడక నష్టపరిహారమునకు స్వయముగా యత్నింపవలెనని బోధించిరి. మరియొకచోట ఇద్దరు కూలివాండ్రు మహాత్ముని దర్శనమునకై ౧౬ మైళ్ళు యిడుమలనెదిరి వచ్చిరి.

బీహారునష్ట పరిహారకార్యము

బాబురాజేంద్రప్రసాదబాబుగారినిధి మార్చి ౧౬వ తేదీవాటికి రు.౨౦,౫౫,౫౫౧ లకు మించినది బీహార్ సెంట్రల్ రిలీఫ్ కమిటీవారు మార్చి ౧౭వ తేది సాయంకాలము సమావేశమై అఖిలభారత కమిటీవారొకదాని నేర్పరచిరి. అందులో ౨౫ గురు సభ్యులుగలరు. గాంధి మహాత్మాగారును, పండితమాలవ్యాగారును, శ్రీమతి సరోజినిదేవిగారును, మౌలానా అబుల్ కలాం ఆజద్‌గారును, డాక్టర్ అన్సారిగారును కూడయున్నారు. వీరు మార్చి ౧౯వ తేది సమావేశమై పాడైన బీహారుపునర్నిర్మాణకార్యక్రమమునుగూర్చి ఆలోచించిరి.

ప్రస్తుతము బాబురాజేంద్రప్రసాదుగారి విచారణక్రింద ౧౫౦ నష్టపరిహార సంఘములును వాటిశాఖలు అనేకములును బీహారురాష్ట్ర మందంతటను పనిచేయుచున్నవి. ఈవివిధశాఖలలో వేయిమంది కార్యనిర్వాహకులు గలరు. మాంఘీరు, చాంపారాన్, దర్భంగా-ముజాఫరుపూర్ ప్రాంతములకు సంబంధించిన శాఖలవారు ఇప్పటికి తెలిసినంతవరకు ౫,౫౫౦ కుటీరములను కట్టించిరి ౯౩౭౦ జనములను ౯,౫౫౦౩ గడికట్టలను ప్రజలకుచితముగా నిచ్చిరి ౨౮౫౩ కంబళ్లను ౧౫,౫౫౫ పంచలను, ౮౦౦ గజములబట్టలను యిచ్చిరి. ౧౫౩౨ మందులను బాగువేయించి ఆహార పదార్థములను పాత్రతనుబట్టి ఉచితముగాను నామమాత్రమైనధరలకును యిచ్చుచున్నారు

ప్రభుత్వమువారుకూడ నిర్మాణ కార్యక్రమమును ప్రారంభించినారు. మోతీహారి ముజఫరుపూరులమధ్య తక్కినచోట్లలోకంటె నష్టముఅధికమని ప్రభుత్వమువారు తలచుటచే ఆప్రాంతములలో సర్వేచేయించుచున్నారు సర్వేపూర్తి కాగానే పునర్నిర్మాణ కార్యమును ప్రారంభించెదరు ప్రభుత్వమువారు యిండ్లుకట్టుకొనగోరువారికి ఋణముల నొసగుటకొకవిధానమును తయారుచేసిరి వడ్డీలేకుండా ఋణమిచ్చు ఏర్పాటులేదు చేసాయమునకును భూకంపమువలన అపారనష్టము కలిగినదికదా, కనుక ప్రభుత్వమువారు నష్టపడినవారి అవసరమునకు వడ్డీలేకుండా అప్పిచ్చుటకై ౫౦ లక్షల రూపాయలను ప్రత్యేకించియున్నారు. దీనిలో కొన్ని వసూలువిషయములో ప్రభుత్వమువారి ఏర్పాటు ఉదారముగాలేదు. ఋణములను యివ్వలేనివారు జాతైనాటి కిచ్చినయెడల అలస్యముగా తీసుకొనిపించినందుకు జామీనాకట్ట పనిలేదని ప్రభుత్వమువారు తెలియజేసిరి

క్వెట్టాయి భూకంప నిధి

మార్చి ౧౭వ తేదీనాడు క్వెట్టాయి స్థానమునుండి తెలిసిన లెక్క ప్రకారము క్వెట్టాయినిధికి మొత్తము రూ ౩౩,౫౩౩-౧౫-౧౫ లును ౧౫ పౌనులును వసూలైనవి.

విప్లవాందోళకులు

ఇప్పటను కాంగ్రెసువారి శాంతవిధానమైన శాసనోల్లంఘనము ఆగినప్పటినుండి, విప్లవాందోళకుల బాంబులకు ప్రాధాన్యము ఎక్కువైనట్లున్నది మొదలు విశేషమున విశేషముగా బెంగాలురాష్ట్రము లోనేయుండెను. కానియిపుడు దక్షిణదేశములోగూడ కనబడుచున్నది. బెంగాలు ప్రభుత్వమువారు అనేకశాసననిర్బంధములద్వారా విప్లవాందోళనమును బాధించుచున్నారు. సంవత్సరములు గడచుచున్నవేగాని ఈ అసాధారణ శాసనములకు అవసరములు పోలేదు. ఇప్పుడు అస్సాం రాష్ట్రములో ఈబాంబుల బాధలు ఎక్కువైనట్లు ప్రభుత్వమువారు అనుమానించుచున్నారు ఇదియిట్లుండగా ఈమధ్య ఢిల్లీలో నొకచోట భూమిక్రింద బాంబులు తయారుచేయు కార్ఖానొకటి యుండెనని పోలీసువారనుమానించి సోదా చేసిరి. కాని ఏమియు దొరకలేదట.

అన్నిటికంటె విశేషమేమనగా చిట్టగాంగులో మేజిస్ట్రేటుగారు విప్లవాందోళకులను పోలీసువారికి చిక్కించుటకై చీటికిమాటికి యుక్తులను చేయుచున్నారు వారము రోజులక్రిందటయిచ్చిన ఒక ఉత్తరువులో ౧౨ సంవత్సరములు మొదలు ౨౫ సంవత్సరముల వరకువయస్సుగల హిందూయువకులుకొన్ని నిర్దిష్ట గ్రామములలో వారిని గుర్తించుటకై టిక్కెట్టునుతమవెంటకొని తిరుగవలెననియు, వారు సైకిళ్లను ఉపయోగింపరాదనియు సూర్యాస్తమయము మొదలు సూర్యోదయమువరకు యిండ్లనుండి వెలికిరాగూడదనియు, పోలీసువారుగాని మిలిటరీవారుగాని అడిగినచో ఆగవలెననియు విధింపబడియున్నది. ఈవిధముగా ఇదివరకెన్నియో ఉత్తరువులుచేయబడినవి. ఈ క్రొత్త ఉత్తరువువలన అవన్నియు విఫలములైనవని ఊహింపవలసియున్నది.

వివిధవార్తలు

తొమ్మిదవ ఆంధ్ర దేశకళావంతుల సంఘ సంస్కరణసభ మచిలీపట్నం

ఈసభ ఈనెల ౨౫ వ తేది ఆదివారము ఉదయము ౮ గంటలనుండి బందరు పురమందిరమందు జరుపబడును. కళావంతుల స్త్రీ పురుషులెల్లరు తప్పక దయచేసి సభజయప్రదము గావింప ప్రార్థితులు శ్రీవరపు దుర్గాప్రసాదరావు, బి. యే. బి. యల్. గారు ఆహ్వాన సంఘాధ్యక్షులు.

మార్దంగికాచార్య శ్రీయుత అక్కాఘాటి రామమూర్తి గారి షష్టిపూర్తి సన్మానోత్సవము బందరు

శ్రీయుత అక్కాఘాటి రామమూర్తిగారి షష్టిపూర్తి సన్మానోత్సవము ఈనెల ౨౪ వ తేది శనివారము ఉదయము ౮ గంటలు మొదలు బందరు పురమందిరమున జరుగును. శ్రీ చల్లపల్లి జమీందారుగారును, కృష్ణాజిల్లాబోర్డు అధ్యక్షులును నగు శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామప్రసాదబహద్దూర్ జమీందారు గారు అధ్యక్షులుగనుండ దయతోనంగీకరించిరి.

దేశోద్ధారక
కాశీనాధుని నాగేశ్వరరావుగారు
సన్మాన సంఘాధ్యక్షులు,

ఇతరగ్రామములకు ది ౨౩-౩-౩౪ రాత్రినుండి బసలు భోజన సదుపాయము లొనర్పబడును

శాంతియుతమైన పికెటింగు

మధ్యరాష్ట్రములో విదేశీయ వస్తువులను కొనవలదనుటని ప్రచారముచేయుచు కొందరు ప్రచారకులు జట్లుగా పనిచేయుచున్నారు. వీరికనిని మధ్యరాష్ట్ర ప్రభుత్వమువారు అరెస్టుచేసి వారిపై మొకద్దమాలుపెట్టి బాధించుచున్నారు మార్చి ౧౬వ తేదీనాడు సాయంకాలము మధ్యరాష్ట్ర కాంగ్రెసు వాలంటీరులు ఆదేవిధముగా ఒకఊరేగింపుగా పోవుచుండగా అరెస్టుచేయబడిరి

శాంతముగా విదేశవస్తువులను కొనరాదని బోధించుట చట్టమునకు విరుద్ధముకాదు. గాంధి మహాత్ముడును ఆకారణముచేత అట్టిప్రచారము చేయువారు కోర్టులో తాము నేరస్థులముకామని వాదించుకొనవచ్చు ననెను. నాగపూరులో మార్చి ౧౬వ తేదీనాడు జరిగిన ఒకసభలో అనిగారుప్రసంగించుచు ఈవిషయములు నన్నిటినిజెప్పి శాంతియుతమైన పికెటింగును సమర్థించిరి. ఇది చట్టమునకు సమ్మతముగానిచో లార్డు యిర్విను ప్రభుత్వము విరమించిన నైత్రసాయి గాంధిగారితో గావించుకొన్న ఒడంబడికలో దానిని చేర్చియుండరు కదా పోవునని అనిగారు చెప్పిరి. ఈ విషయము హైకోర్టువరకు గూడ పోవలసియున్నది గాన న్యాయవాదులందరు ఈవిషయమున సహాయపడవలసినదని అనిగారు చెప్పిరి.

జి. ఐ. పి. రైల్వే ఉద్యోగుల సంఖ్య తగ్గింపబడుట

1928 లో జి. ఐ. పి. రైల్వే కంపెనిలో 123000 మంది ఉద్యోగులుండిరి. క్రమక్రమముగా పనికి యిబ్బంది కలుగ దానే ఉద్యోగుల సంఖ్యను 84000 వరకు తగ్గింపబడెను. ఆనే

[illegible] శిల్పాలలోను [illegible] మెంటు చేయబడెను. ఖర్చులు [illegible] ఫలితముగా మాసివతిరిగి వార్జిగూ [illegible] ఏజంటు తెలిపిరి.

[illegible] ఛార్జి తగ్గించినయెడల కంపెనీకి 11 ల [illegible] ఛార్జి తగ్గించినయెడల ప్రయాణీకు [illegible] వినియోగించుకొనినపక్షమున కంపెనీకి [illegible] నష్టము వచ్చును. వ్యాపారము తగ్గిపోయినది. [illegible] ఛార్జి తగ్గించిరి. ఈ ఆదాయము వ్యాపారస్థులు హైదరాబాదు [illegible] చూడవలెను. వ్యాపారములో ముఖ్యముగా సాహసము అత్యవసరము.

విదేశపు బియ్యము దిగుమతి

చెన్నపురి శాసనసభలో ప్రశ్నలు

ఎ. బి. శెట్టిగారు ప్రశ్న:—ఈ రాష్ట్రములోనికి విదేశపు బియ్యము దిగుమతి నాటంకపరుచుటకు ప్రభుత్వమువారేమి చర్య తీసికొనిరి?

మంత్రి జవాబు:—విదేశబియ్యము దిగుమతిని త్వరలోనే యటంకపరుచుట యవసరమని ఇండియా ప్రభుత్వమువారికి తెలియజేసియుంటిమి. ఆవిషయమునుగూర్చి వారు యోచించుచున్నారు.

ప్రస్తుతము ప్రభుత్వమువారు రీవిషయమున నింకేమిచర్యయును తీసికొనలేదు.

ఖా[illegible] భాండారు ఉద్యోగిని వదలుమనిఉత్తరువు

ఢిల్లీలో జరుగుచున్న భారత పత్రికల ప్రదర్శనము [illegible] ఖాదీభాండారుశాలలో ఉద్యోగిగనున్న విక్రయదారు [illegible] శెవర్జీఅనువానిని 24 గంటలలోగా ఢిల్లీ [illegible] విడిచి తిరిగి రాకూడదని పంజాబు క్రిమినలులా సవ [illegible] పోలీసువారు నోటీసుపంపిరి. ఇందుకు [illegible] ఏడాదిశిక్ష జరిమానా విధింపబడునని తె[illegible]. యీతడు ఢిల్లీ ఖాదీభాండారు వారివద్ద [illegible] ఉద్యోగిగ పనిచేయుచుండెను.

[illegible] లాలుగారి బీహారు సేవ ప్రశంస

[illegible] భూకంప సహాయనిధి కార్యనిర్వాహక [illegible] 10 వ తేదిని [illegible] సమావేశమైరి. పండిట [illegible] లాలు నెహ్రూగారు బీహారులో చేసిన సేవను [illegible] యొక్క [illegible] మాపింపబడెను. [illegible] కమిటీకి [illegible] పిచ్చి [illegible] దవలెనుగాని ఎన్నుకొనిరి [illegible] కృతజ్ఞతాపూర్వకముగా [illegible] తీర్మానించిరి

వింతలు విశేషములు

తేనెటీగలు శాంతముగా అస్పృశ్యుల బంపుట

[illegible] లాలో [illegible] సాయిగారికి తోటయందు చేయబడెను. [illegible] గారు [illegible] కొందరు [illegible] తేనెటీగలు వచ్చి అచ్చట వచ్చినవారిలో ఇద్దరిని కుట్టుటకు మొదలిడెను. వారిలో ఒకడు [illegible] పున వాటితో పోరాడెను కాని [illegible] రెండు [illegible] కట్టుటచే [illegible] పోయెను. మరియొకడు అవికుట్టుచున్నను [illegible] అప్పుడు తేనెటీగలు కట్టుక [illegible] పైగా ఎగురుచు [illegible] ౧౦ ని. [illegible] తర్వాత మరియొకడు [illegible] కొనివచ్చి [illegible] వేస్తెను. [illegible] తేనెటీగలన్నియు [illegible] నవి.

స్త్రీలకు అందము, [illegible] తెలుసునా?

చికాగోలో [illegible] అను కన్యకయొక్క [illegible] అందమునకు తానె ఆమెను మోహించి ఆమెను వివాహమాడెను. కాని యితడొక్కడేనా ఆమెను మోహించినది? చికాగోనంతయు మోహించెను. ఆమెను మోహించినవారిలో ఒక కోటీశ్వరుడుండెను. రూత్ అతనితో సాకిపోయెను. [illegible] తో [illegible] వ్యవహారముచేసెను [illegible] గారు తన భార్య [illegible] కోటీశ్వరునిపై ౧౦౦౦౦౦ పౌనుల నష్టపరిహారము దావావేసెను. అంతేకాదు. [illegible] రూతమ్మ కోటీశ్వరునిపై నమ్మకద్రోహ మారోపించి ౬౦౦౦౦ పౌనుల నష్టపరిహారము కోరెను.

భార్యపై శారదాచట్ట ప్రయోగము

లక్నోకు ధవళీమేక్ అనువతను జిల్లా మేజిస్ట్రేటుగారి ఎదుట తనభార్యపైనను తలిదండ్రులపైనను [illegible] మరికొందరు బంధువులపైనను నేరము పెట్టెను. నేరమేమనగా వారందరుకలిసి తనపదేండ్లకూతురగు శాంతిని ఇరువదేండ్ల వయసుగల గోవిందవిష్ణుకిచ్చి వివాహము చేసినారని జిల్లామేజస్ట్రేటు కేసును విచారణకై కల్యాణలోని రవిదెంటు మేజిస్ట్రేటునకు పంపెను

రోజుకు ౩౦౦ సిగరెట్లు త్రాగినవాడు

అమెరికా కవియగు హార్వేలిలెన్ అనువతడు తాను వ్రాయు ప్రతిమాటకు ఒక్కొక్క సిగరెట్టు త్రాగెనట. తాను వ్రాసిన నవలలలో కడపటిదానిని ౫లక్షల మాటలుగల దానిని పూర్తి చేయుటకు నాలుగేండ్లుపట్టెను. దినమునకు సాటున ౩౦౦ సిగరెట్లు త్రాగెనట

౧౯౩౩ సంవత్సరములో బ్రిటిషు స్త్రీలు ౩౦౦౦౦౦౦౦ టోపీలకంటె పైగా కొనిరి.

జీతములు వద్దన్న శాసన సభ్యులు

గత ఆర్థిక సంవత్సరములో కొందరు పార్లమెంటుసభ్యులు జీతములను పొందుటకు నిరాకరించుటచేతను, కొందరు సభ్యుల స్థలములు కాళీగానుండుటచేతను పార్లమెంటు కామన్సుసభకగు ఖర్చులో అందును ౩౩[illegible] పౌనులు మిగిలెనట.

క్రీస్తుశకపూర్వము ౫౦౦ సంవత్సరము మొదలుకొనిఇప్పటికి [illegible] మహాసంగ్రామములు జరిగెను. వాటిలో ౧౮౭౫ యుద్ధములలో ఫ్రాన్సుచేరియుండెను. బ్రిటనుచేరటికి ౧౭౫ యుద్ధములును, రష్యాచేరటికి ౧౫౧ యుద్ధములును, ఆస్ట్రియాకు ౧౩౧ యుద్ధములును గలవు, హాలండు ౧౦౦ సంవత్సరములుగా శాంతముగా నున్నది.

మాంసముతినని పిల్లి!

మదరాసులో చింతాద్రిపేటలో శ్రీయుత హనుమాన్ సింగుగారికి సుశీలాబాయిఅను పేరుగల పిల్లియొకటి గలదట. అపిల్లి [illegible] అన్నము మాత్రమే తినునట [illegible] పచ్చి [illegible] పంక్తుకొనదట. అది మాంసము [illegible] మదరాసు జంతుప్రదర్శనములో దానికి నాలుగు బహుమతులు లభించెనట అని ఆంధ్రపత్రికకు హనుమాన్ సింగుగారే వ్రాయుచున్నారు

తోకలేనికోతి మనుష్యులనుచూచి సిగ్గుపడుట

[illegible] తోటయందులో [illegible] తోక [illegible] తోకలేని కోతి [illegible] వానికిసులు. ఏరిగాను [illegible] భాష్య [illegible] బాగుగా పెరిగిన పిల్లి [illegible] గుండ్రముగానున్నది. [illegible] మనుష్యుల [illegible] యున్నది. మనుష్యులనుచూచిన నది చాల సిగ్గుపడును.

సంస్థానవార్తలు

తిరువాన్కూరులో తేయాకుపంట తగ్గించుట

ఇండియా ప్రభుత్వమువారు తేయాకు పంటను తగ్గించదలచిరి [illegible] తిరువాన్కూరు సంస్థానములోకూడ తేయాకు పంటను తగ్గించుటకై [illegible] పండింపరాదని ఒకశాసనము నేర్పరచుటకును సంస్థానప్రభుత్వము వారేర్పరచిరి మహారాజాగారు దాని నామోదించినారు

కాశ్మీర రాజ్యాంగ సంస్కరణ

౭౧ సభ్యుల-శాసన సభ

కాశ్మీర మహారాజాగారు కొన్నిరోజులనుండి క్రొత్తఢిల్లీలోయున్నారు. అచట వారి ప్రధానమంత్రియగు కర్నల్ కాల్విన్ గారును యితరమంత్రులును వారితో కాశ్మీర సంస్థాన రాజ్యాంగ సంస్కరణవిషయమై సంభాషించిరి, [illegible] లతోబాటు మరికొందరు యిండియా ప్రభుత్వమునకు [illegible] ధించని రాజ్యాంగనిపుణుల సలహాలు గైకొనబడినవి. [illegible] ప్రాయము లన్నిటినిబట్టి రాజ్యాంగ మొకటి తయారు చేయబడినది. అది త్వరలో ప్రకటింపబడగలదు. ఈవిధానము ప్రకారము సుమారు ౭౧ సభ్యులుగల శాసనసభయొకటి యుండునని [illegible] మహమ్మదీయులకు యిప్పటికంటె ఎక్కువ స్థానము లుండునని తెలియుచున్నది.

[illegible]

విదేశపు బియ్యము దిగుమతి

[illegible]

కాశ్మీరు [illegible] ప్రయోగము

[illegible]

[illegible] సిగరెట్లు [illegible]

[illegible]

[illegible] ౧౦౦౦౦౦౦౦ [illegible]

[illegible]

[illegible]

[illegible]

సంస్థానవార్తలు

[illegible]

[illegible]

కాశ్మీర రాజ్యాంగ సంస్కరణ

[illegible]

వింతలు విశేషములు

[illegible]

[illegible]

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు:— "మేనేజరు గోలకొండపత్రిక" హైదరాబాదు, అని వ్రాయుము.

REG. No. N. 45 Reg. No. M. 21

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad | Editor K. Balakrishna Reddy.

మ. ఘ. వ. నిజాం సంస్థానపు రైల్వే

ప్రకటన

—(౦)—

ప్రయాణీకుల బండ్ల రాకపోకల కాలము దెలుపు పట్టిక ౧౯౩౪ ఏప్రిలు ౧ వ తేది ఆదివారము నుండి అమలుకు వచ్చును.

ఎగువ బండ్లు					పెద్దలైను		దిగువ బండ్లు 2 ప్యాసింజరు		4 ప్యాసింజరు		
			14—30	22—00	రా వాడి	పో	3—05		11—18		
			10—00	17—38	పో. హైదరాబాదు	రా	8—23	2 ప్యాసిం॥	15—28	12 ప్యాసిం	
11—32		7—27	9—48	1—25	15—40 రా (దక్కన్)	పో	8—34	13—28	15—43	18—35	
11—06		7—05	9—22	17—05	15—20 పో సికింద్రాబాదు	రా	9—00	13—50	16—05	18—67	
10—34		6—48	8 ప్యాసిం	1 ప్యాసింజరు సికింద్రాబాదు వాడి	15—07 రా		14 ప్యాసిం				
						పో	9—20	14—00		19—15	గ్రాండుట్రంకు యక్స్ప్రెసు ఢిల్లినుండి
	వరంగల్ కు		ఢిల్లీకి								
7—00	6—56	8—40	22—38		11—40 పో. కాజీపేట	రా	12—45	17—28		22—12	3—15
13 ప్యాసిం	6—15	11 ప్యాసిం	22—18		11—22 రా					8 వరం బెజ. వాడ మిక్స్డు	
						పో		17—38		23—00	3—33
	19—00		17—25		5—45 పో బెజవాడ	రా		23—00		10—00	7—38
	7 బెజవాడ వరంగల్ మిక్స్డు		గ్రాండు ట్రంకు యక్స్ప్రెసు మద్రాసునుండి		1 ప్యాసింజరు						మద్రాసుకు

గ్రాండుట్రంకు యక్స్ప్రెసు మద్రాసుకు	బెజవాడ వరంగల్లు మిక్స్డు				7 వరంగల్లు బెజవాడ మిక్స్డు	గ్రాండుట్రంకు యక్స్ప్రెసు మద్రాసుకు
3—33	23—00	పో	కాజీపేట	రా	6—15	22—18
3—15	21—00	రా		పో	6—56	22—38
21—45	13—08		బల్లార్షా	రా	14—13	4—08
ఢిల్లీనుండి	వరంగలు నుండి				వరంగల్ కు	ఢిల్లీకి

సికిందాబాదు—హైదాబాదు పెద్దలైను — వికారాబాదు - మహమ్మదాబాదు - బీదరు-ఉద్గీరు - పర్లి - వైజ్నాథ్

22 మిక్స్డు	24 మిక్స్డు	10 మిక్స్డు				9 మిక్స్డు	28 మిక్స్డు	21 మిక్స్డు
		18—26	రా	సికింద్రాబాదు	పో.	10—20		
		11—54	,,	హైదాబాదు పెద్దలైను	,,	11—00		
		14—35	పో	వికారాబాదు	రా	13—45		
	18—1[illegible]	13—30	రా		పో.	14—44	19—30	
	14—51	10—03	పో	మహమ్మదాబాదు- బీదరు	రా,	18—02	22—46	
	14—45	[illegible]—56	రా.		పో.	18—10	23—52	
	12—55	8—00	పో.	భాల్కి	రా	19—48	00—30	
00—05		7—35	రా		పో	19—57		7—45
22—25		5—55	పో	ఉద్గీరు (నిజాం)	రా	21—55		9—48
22—00			రా.		పో.			9—58
16—25				పర్లి -- వైజ్నాథ్	రా,			15—31

ముఖ్యమైన మార్పులు

దక్షిణమునకుబోవు గ్రాండుట్రంకుయక్స్ప్రెస్సు బల్లార్షాకు యిప్పటికంటె ౩౦ నిమిషములాలస్యముగా వదలి బెజవాడకు ఇప్పటికంటె ౩౦ నిమిషములాలస్యముగా చేరును. ఉత్తరమునకు బోవు గ్రాండుట్రంకుయక్స్ప్రెస్సు బెజవాడను యిప్పటికంటె ౪౭ నిమిషములు ముందుగావదలి బల్లార్షాకు ఇప్పటికంటె ౩౭ నిమిషములు ముందుగాచేరును. ఈ మార్పులవలన కాజీపేటకును సికింద్రాబాదు—నాంపల్లి (హైదాబాదు పెద్దలైను) స్టేషనులకును మధ్య ఈయక్స్ప్రెస్సునకందించుబండ్లు మార్పుచేయబడినది సికిందాబాదు మరియు నాంపల్లి (హైదరాబాదు పెద్దలైను స్టేషను)లకును, వికారాబాదు—పర్లి వైజ్నాథ్ శాఖ కును మధ్యనడచు రైలుబండ్లరాక పోకల కాలములుపూర్తిగా మార్చబడినవి. రెండువైపులను ఒక ఉదయము బండిని ఒక సాయంకాలపుబండిని ఏర్పాటుచేయుటకై ఈ మార్పుచేయబడినది.

త్రూ బండ్లు (మధ్యలో మారని పెట్టెలు)

సికింద్రాబాదునుండి బొంబాయి వరకు మధ్యలో మారకపోవు త్రూ సర్వీసు పెట్టెయొకటి యిప్పుడములలో నున్న ప్రోగ్రాము ప్రకారము నడచును.

౧౯౩౪ ఏప్రిలు ౧ వ తేది నుండి నాంపల్లి (హైదరాబాదు పెద్దలైను) స్టేషనుకును ఢిల్లీకిని మధ్య నడచు త్రూ సర్వీసు ఉత్తమతరగతి బోగిపెట్టె తోడు మూడవతరగతి ప్రయాణీకులకును సామానుకున్ను వసతిగల బోగిపెట్టె యొకటి చేర్చబడును.

౧౯౩౪ మార్చి ౧ వ తేది నుండి జూను ౩౦ వ తేదివరకు మొదటి, రెండవ, మూడవ తరగతుల వసతులు గల బోగిపెట్టె యొకటి హైదరాబాదు పెద్దలైను — మద్రాసుల మధ్య నడచును అదే కాలవ్యవధివరకు సికిందరాబాదు బెంగళూరునగరముల మధ్య మొదటి రెండవ తరగతులు గల పెట్టె యొకటి నడుచును అవి ఈ క్రింది ప్రోగ్రాము ప్రకారము నడచును.

19—50	రా సికింద్రాబాదు	పో.	6—30	15—40	రా. హైదరాబాదు పెద్దలైను	పో	18—28
19—18	రా హైదరాబాదు పెద్దలైను	పో.	6—46	15—07	రా సికింద్రాబాదు	పో.	14—00
9—00	పో- గుంతకల్	రా	17—10	5—45	పో. బెజవాడ	రా	23—00
7—45	రా	పో.	18—10	5—10	రా	పో	23—35
21—30	పో. బెంగళూరు నగరము	రా	6—15	20—30	పో. మద్రాసు	రా	8—35

రాకపోకల కాలవివరములకు స్టేషనులవద్దను 1—4—1934 నుండి ఈ రైల్వే టైంటేబిలు అండ్ గైడును చూడుడు,

సికింద్రాబాదు—దక్కన్,

తేది ౧౭ మార్చి 1934

ఎచ్. ఇ. విలియంస్,
చీఫ్ ట్రాన్స్పోర్టేషన్ సూపరింటెండెంట్
అండ్ చీఫ్ కమర్షియల్ మేనేజర్.

సప్తాహ సౌకర్యములు

ప్రపంచములో మానవుడు జనన మొందినదానికి ఫలితముగ భక్తి జ్ఞాన వైరాగ్యములు కలిగియుండుట పరమావశ్యకము. ఇంతయేకాక కొందరు మనీషులు యజ్ఞదానతపః కర్మములనయితము భగవద్గీతయందు చెప్పఁడినరీతిగ కేవల ప్రాచీనకర్మ బంధనివృత్తికై యాచరించెదరు ఇట్టి యాచరణయందలి నైపుణ్యము కలిగియుండుట యత్యావశ్యకము సకల మానవకోటికి జీవనాధారము అన్నము. ఇట్టి అన్నము క్షుద్బాధచె గుందుచున్న బీదలకు దానమొనరించుటకూడ యజ్ఞములో చేరినది. దీనినే మనవారు సప్తాహమని చెప్పుచున్నారు ఇక సప్తాహమున కేతెంచు సేవకుల భక్తుల కొంతవరకు విచారింతము శ్లో॥ మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే యతతా మపిసిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః॥ అను గీతా వచనానుసారముగ వెయ్యమంది మనుష్యులతో ఒకానొకనికిమాత్రము భక్తిజ్ఞానము లందాసక్తి కల్గి ప్రయత్నమొనరించును ప్రయత్నమొనరించువెయ్యమంది సిద్ధులలో ఒకానొకడు మాత్రము పరమేశ్వరుని నిజస్వరూపమును తెలిసికొనుచున్నాడు ఇట్లే సప్తాహమునకువచ్చు స్త్రీ పురుషులలో సహితమువందమందిలో వొక్కడైనను పరమేశ్వరునియెడ భక్తిశ్రద్ధ కలిగి భగవద్భజనాభి వర్ధనమొనరించు వాడుండునని సందేహము కలుగుచున్నది జన బాహుళ్యములో భగవన్నామ సంకీర్తన, శ్రవణమొనరించి స్వామివారిని సేవించి కృతార్థులు కాగలరనుట కుదయించువారలు, స్వామివారి కళ్యాణ సందర్భమున యాళికనిచే స్ఫుటముగా నుచ్చరింపబడు నిగమాదులను విని తరించెదరు. గోష్టి ధన్యులును, అహర్నిశలు జరుగు భగవద్భజనలయందు పాల్గొనుట కిష్టపడని విసుకుచెందని మహానుభావులు అత్యల్ప సంఖ్యాకులుగ నున్నారనుట నిర్వివాదాంశము. షోకువేసుకొని, స్వాతవస్త్రాలంకార భూషితులై సప్తాహమునకు వచ్చు ప్రేక్షకులలో యధిక సంఖ్యాకులు పరనారీమణుల సందర్శనమాత్రమున పుష్పబాణుని విశితబాణ ఘాతలకు తాళజాలక చలించిన హృదయములై భగవత్ప్రసాదితమైన విజ్ఞానమును నాశనమొనరించి పరసతీ కుచాలింగనమే పరమపదమని తలపోయుచు వారిచుట్టు చిత్రకార్తి కుక్కలమాదిరి తిరుగుచుందురు కొందరు మద్యపాన మొనరించి మైకముకన్నటచే వివశులై బజారులవెంబడి వినోదముగ సంచారము చేయుచుందురు మరికొందరు కొన్ని బొమ్మలు కొనుటకును, పకోడి, మిఠాయి, జిలేబి మున్నగు మధుర పదార్థములచే పొట్టల నింపుకొనుటకును, ఇంకను గొందరు రంకుల్ రాటములపై నెక్కి ఆనందించుటకును విజయము చేయుదురు. ఇట్టివారు బహుజన సమాజ సందర్శనమున హాయిగా తమ మనంబులను, సర్వమానవ హృదంతరాళముల తాండవమాడు జగన్నాటక సూత్రధారియగు పరాత్పరునియందు లగ్నమొనరింప శక్యములై అనంత సాగరమున నీమలాడుటకుమారుగ దుష్కృత్యములకు గడించుట కతంగంతు కోచకుండును. ప్రేక్షకులందరి యుక్తిప్రాయములల్లై విపరీతముగ నుండునని చెప్పుటకు కలమపడరు బుద్ధిమంతులగు కొందరు బీదజనులు విద్వాంసులం పేరొందిన గాయకుల గానామృతముచేత, పీనుల విందొనరించుటకును, పత్యునస్త్రేష్టుల సందర్శనంబున నేత్రోత్సవ మొనరించుటకును భగవద్దాసానుదాసుల పరస్పర గుణానుభవముల వినికిచేతను, భగవత్ప్రసాద స్వీకారముతో పునీతులగు నుద్దేశమున నేతెంచెదరు అట్టివారు బ్రాహ్మణ వైశ్యేతరులుకూడ నయియుండవచ్చును కాని ఇట్టి బీదజనులకు భోజనము లేమింజేసి కలుగు యిక్కట్టుల నిదిగిక మదహరించెదను

ఫలాపేక్ష లేమింజేసి సమత్వముమూర్తీభవించిన వాయ మనట్లు భేదమావంత యునులేక సకలవర్ణములవారికి సమానముగను, శ్లాఘా పాత్రముగను నొనరింపబడు వ్యవస్థాకౌశల్యముచె గూడుకొనిన సప్తాహముసకల సత్కర్మములకు మార్గదర్శకమై మోక్ష సామ్రాజ్యాధి కారినిగ జేయుటకు సహకారియగుచున్నది ఎట్లన

శ్లో॥ యజ్ఞదానతపః కర్మ న త్యాజ్యం కార్య మేవతత్
యజ్ఞో దానం తపశ్చైవ పావనాని మనీషిణాం॥

యని గీతాచార్యు డానతిచ్చినట్లు పవిత్రసంకల్పమున బీదలకు అన్నదాన మొసంగునట్టి ద్రవ్యయజ్ఞమును సాధరణయోగ్యమైనదే ఇట్టి యజ్ఞము గుణకర్మవిభాగముల ననుసరించి మూడు విధములైయున్నది అందు మొదటిది సాత్త్వికయజ్ఞము రెండవది రాజసయజ్ఞము మరియుమూడవది తామసయజ్ఞము వీనిన్నిటిలో సాత్త్వికయజ్ఞము మాత్రము యజ్ఞరాజముకాదు కోరు యజ్ఞశ్రేష్ఠము బంటుకన యజమానునికొరకు దిన మెల్లయు శ్రద్ధాపూర్వకముగ పనిచేసి సాయంత్రము సితవపని డిన జమానన కప్పగించి గృహంబునకు జనువిధంబున సిరిఛిమానిస్యై సాక్షాత్ పరబ్రహ్మమూర్తి యగు సర్వేశ్వరుడే జాతిమతభేదములేక సకలమానవ హృత్పుండరీకవాసియై బీదజనరూపమున మనవద్దకు వచ్చినాడని తలచియథాశక్తి దేవచ్చిన కడుహీన జాతివానినైనను బంధువుగభావించి అతిథిసత్కారోపేతముగ సంతుష్టనిడుట తనవిధమైన ప్రతిఫలము నపేక్షించక నిష్కామ్యబుద్ధితో కర్మఫల త్యాగమొనరించుటయే సాత్త్వికయజ్ఞ మనబడును రాజసయజ్ఞ మెట్టిదన ప్రఫలాపేక్షతో డాంబికాహంకారయుతుడై తాను ధర్మాత్ముడని లోకములో గొప్పపేరు సంపాదించగలందులకై పరలోక భోగముల నాసించి సమత్వముకు శాశనమొనరించి జాతిమత భేదములచె, అగ్రవర్ణముల (బ్రాహ్మణ, వైష్ణవ, వైశ్య) బృందమునకు చెందిన ధనవంతులకు పేరుపొందినవారిని మాత్రము గౌరవించి వారికి భక్ష్యభోజ్య లేహ్యపేయముల గు చతుర్విధ పక్వాన్నములను శ్రద్ధాసోపేతముగ భుజించగ లంమలకు ద్విగుణముగ అవగా తాము వినంతలిని తగిఅంత పారవేయునట్లొసంగుదురు ఇక శూద్రాది జాతులవారికన్నము కోర్కెనే దొరకదు ఒకవేళ విశ్వప్రయత్నముపై దైవాయంత్రమువలో లభించినను అయ్యది నానబాలు అన్నముగను ఇసుకపూరితముగను నుండును కూరగాయ లెవ్వియును తక్కులందీయని కొద్దిచింతకాయ పచ్చడియును, ఉడకకుల్యమైన ఉప్పులేనిచారును వారిపాలిటికి క్షుద్బాధ మాన్పుచున్నవి. హరిహరీ! ఇటువంటి భోజనముకన్న భగవదుపాసనతో గూడుకొనిన శుష్కోపవాసము శ్రేష్ఠతరము. నిష్పక్షపాతముగ నాలోచించిన ప్రలయమునకిదియే రాజసయజ్ఞమని చెప్పదగినది ఏలయన సప్తాహమునబడు నీ అన్నయజ్ఞము యొక్క ముఖ్యోద్దేశము క్షుత్పిపాసాపీడిత దరిద్రజన రక్షణయేగదా? అట్టికరి జాతిమత భేదముల పాటింపనేల? శూద్రులు హరిజనులు మున్నగు వర్ణములవారికి విడదీసి ప్రత్యేకముగనైనను భోజనవ్యవస్థ యొనరించకుండుటకు హేతువెయ్యది? శూద్రాదివర్ణములవారి సహాయము నిరాకరించి ఎంతటి గొప్ప వ్యక్తియైనను సప్తాహము నిర్వహించగలడా! ఉదయమాదిగా కట్టెలు పగులగొట్టుటకు నియమింపబడిన మాదిగవాండ్లుగాని అంట్లుతోముటకు పూనుకొనిన రజకులు మున్నగువారి పాటలవాండ్లుగాని కూలిడబ్బును పొందకపోగా క్షుధార్తి కడుపై విలపించు సమయమునసైన పిడికెడన్నమును పొందగూడదా విచారింపుడు దినమెల్లకష్టమొనరించు వారిని ఆ యే యిటు బంధు ల నుట్టి కోసఁ వెళ్ళ వెంబడి లోనొరదు ఆకలివేసనల్లాడి శుష్కభూతుడై చనిపోవుటకు సిద్ధమైనను బ్రాహ్మణజాతివారు భోజనము బ్రాహ్మణజాతివారు భోజనము భుజించిననిది ఒక్క మెతుకైనను బయటికిరాదు హా! హా!! ఇదియేటి ఆచారము? ఇదియేటి సమత్వము? ఇదియేటి డాంబికము? బ్రాహ్మణులు భుజించిన యెంగిలివిస్తరైనను శూద్రాదులకు పంచిపెట్టుటకు దేమి? వారికి అయిన తినుటకై ఎంగిలాకుకైన పెట్టవలెనా? యని బ్రాహ్మణులు మొలకులవంటి కర్కశోర గుర్భషలాడి క్షుత్పిపాసా పీడితులైన బీదజనుల హృదయములను మరింతపరితపింప జేయుచున్నారు దీనినిబట్టిచూడగా కొందరు ద్రవ్యోన్మత్తులను బట్టినట్లు సప్తాహదాతకూటికి యిబ్బందిలేని బ్రాహ్మణవైశ్య జాతులలోని ధనికులసౌఖ్యాభివృద్ధి కలిగించుచున్నారుగాని నిష్కాపట దరిద్ర జనాభ్యుదయము నొనరించుటలేదని స్పష్టపడగలదు. కావున వేమనగారు చెప్పినట్లు సప్తాహదాత మేరమెప్పుల దాతయై తెలయుచున్నాడు ఇకవిధి హీనముగను ద్రవ్యహీనముగను మంత్రహీనముగను దక్షిణాహీనముగను శ్రద్ధారహితముగను తరసాత్వికరాశమూలతో అన్నదాన మొనరించు సప్తాహము కేవలతామసయజ్ఞములో చేరినది ఇటువంటి నామమాత్రాన్నదానమున క్షత్రియ శుద్ధుల నొనరించుట మానుగయున్నంను సరియైన వ్యవస్థచేసి, కార్యశూరులగు యువకుల చేర్పాటుచేసి సాధ్యమైనంతవరకు సకలవర్ణములవారికి సౌకర్యములు కలుగునట్లు చేయుట క్రతుకర్త యొక్క ముఖ్యధర్మము. సమత్వసిద్ధి దీనియందే మూర్తీభవించియున్నదనుట నిరతిశయము గావ క్రతుదీక్ష పరులు ప్రప్రథమమున సరియైన ఏర్పాట్లుగావించి కార్యరంగమున ప్రవేశించుట సమంజసమని నాయభిమతము

ఇట్లు
ఒకవిశేఖర.